**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్


ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:258 | ఆదివారం ఏప్రిల్ 19, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం



- బిల్లును అడ్డుకుని పెద్ద తప్పు చేశాయి
- ఊరూరా ఈ విషయం ప్రచారం చేయండి
- కేబినెట్ భేటీలో ప్రధాని మోడీ సూచన
- కేంద్ర ఉద్యోగులకు 2శాతం డిఎ పెంపు
- 13వేల కోట్లతో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటు

మహిళా రిజర్వేషన్ల కోసం తెచ్చిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ విషయంలో విపక్షాలు జీవితాంతం చింతిస్తాయన్నారు. ప్రధాని అధ్యక్షతన దిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో శనివారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు ఇవ్వకుండా ప్రతిపక్ష పార్టీలు పెద్ద తప్పు చేశాయని ప్రధాని మోదీ అన్నారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లించుకుంటాయని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలు మహిళలకు వ్యతిరేకమనే విషయాన్ని ప్రతి గ్రామానికి చేరేలా తెలియజేయాలని పిలుపునిచ్చారు.

పేజి 2లో ▶

## మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ కుట్ర

- డీలిమిటేషన్‌తో తమిళనాడు ప్రాధాన్యం తగ్గింపు
- అందుకే రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకున్నాం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో రాహుల్



మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. అందుకే దానిని అడ్డుకున్నామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు. తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అనిపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు. పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాల ను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి
ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు. ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

**సమాధానం చెప్పకోలేని స్థితిలో విపక్షాలు**
**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**



నియోజకవర్గాల పునర్విభన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. శనివారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరోసారి అన్యాయం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. పేజి 2లో ▶

## మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

- బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం
- చిత్తశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



2లో

## పునర్వికకు పునర్జన్మ

**నూరేళ్లు జీవించు చిట్టితల్లీ**



2లో..

## మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

- పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది
- రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది
- మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు



2లో..

## మహిళల హక్కులను విపక్షాలు కాలరాశాయి: లక్ష్మణ్



హైదరాబాద్: రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి, మహిళల హక్కులను విపక్షాలు కాల రాశాయని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మహిళలు కదం తొక్కుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాది ప్రజలు కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలకు బుద్ధి చెబుతారని అన్నారు. " మోదీకి ఆదరణ పెరుగుతుంది, భాజపా బలపడుతుందనే బిల్లును అడ్డుకున్నారు. మహిళలను చట్టసభలకు రాకుండా అడ్డుకున్నారు. దక్షిణాదికి అన్యాయం జరగదని చెప్పినా సాంకేతిక కారణాలతో మహిళా బిల్లును అడ్డుకున్నారు. దేశవ్యాప్తంగా మహిళలను ఏకం చేసి కాంగ్రెస్, విపక్షాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం.

## ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

**పోలవరం ప్రాంతంలో తొలగని భయాందోళన**



పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది. ఆవు మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

పేజి 2లో ▶

# భానుడి భగ భగ..

**కుమురంభీం జిల్లాలో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత**

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం నుంచే భానుడు భగభగమంటున్నాడు. వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన ప్రజలు ఎండవేడిమి తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు. శనివారం కుమురంభీం జిల్లా కెరమెరిలో అత్యధికంగా 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా మెండోరాలో 44.5 డిగ్రీలు,



పేజి 2లో ▶

## ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

**ఎయిర్‌పోర్ట్ అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష**



2లో

తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకుతీసుకుని వెళ్లాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

## ఎంపీ శ్రీ లావు శ్రీ కృష్ణదేవరాయలు మరియు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన వివరాలు



**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 18;**

నరసరావుపేట ఎంపీ ఆవు శ్రీ కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు అనగా ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు మాచర్ల మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల నందు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన డైనింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని మాచర్ల శాసనసభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

## కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మెల్యే జూలకంటి పుట్టినరోజు వేడుకలు



**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 18;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ లో పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో భారీ కేకు ను కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత, జూలకంటి ముద్దుబిడ్డ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 19వ తేదిన ఖమ్మంలో జరగబోయే బి.ఆర్.ఎస్ పార్టీ మినీ ప్లీనరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి-

**మాజీ ఎమ్మెల్యే & ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్...!**
**వేదిక:మమతా కాలేజీ గ్రౌండ్స్-ఖమ్మం పట్టణం**
**తేదీ & సమయం: 19/04/2026, సా: 05:00గం.లకు.**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18**

ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులకు నమస్కారం, ఈనెల 27వ తేదీన జరగబోయే బి ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈనెల 19వ తేదీన ఖమ్మం పట్టణంలోని మమతా కాలేజీ గ్రౌండ్ లో బి ఆర్.ఎస్ పార్టీ మినీ ప్లీనరీ కార్యక్రమం నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు ఈ యొక్క మినీ ప్లీనరీ కార్యక్రమానికి బి ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. కావున ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు టౌన్, ఇల్లందు మండలం, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, బయ్యారం మండలాల బి ఆర్.ఎస్ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బి ఆర్.ఎస్ పార్టీ అభిమానులందరూ పాల్గొని ఈ యొక్క మినీ ప్లినరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను.

## ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

మొదటిపేజీ తరువాయి

సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షించేందుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరిస్తోందో తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పులి సంచారం కారణంగా గ్రామస్తులు, అలాగే

పోలవరం ప్రాజెక్ట్ కార్మికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయంలో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని అటవీశాఖ అధికారులు సూచించారు. అలాగే పరిస్థితిని నిశితంగా గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

మొదటిపేజీ తరువాయి

మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి. ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు పరిస్థితి కూడా అలాగే అవుతుందని పేర్కొన్నారు. నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండేలా పరిస్థితి మనం ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి కేంద్రంలో సీట్లు తక్కువగా ఉన్నాయి కాబట్టి టీడీపీకి ఇంపార్టెన్స్ ఇస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభ ఉన్నది చట్టాలు చేయడానికి మాత్రమేనని చెప్పుకొచ్చారు. వాటిని ఇంప్లిమెంట్ చేసేది స్థానికంగా ఉండే రాష్ట్ర ప్రభుత్వాలు అధికార యంత్రాంగమని తెలిపారు. 2/3 మెజార్టీ వచ్చినంత మాత్రాన అన్నింటిని చట్టాలు చేయలేమని పేర్కొన్నారు. కేంద్రంలో మెజార్టీ ఉందని ప్రధానిగా ఉన్న ఎవరైనా తనకు తనకు రాజుగా 2/ 3 మెజార్టీతో చట్టం చేసుకుంటే ఒప్పుకోరు కదా అని ప్రశ్నించారు. డిక్టేటర్‌షిప్‌ని ఎవరు ఒప్పుకోరని చెప్పారు. ఏపీలో ప్రతిపక్షానికి కేవలం 11 సీట్లే ఉన్నాయని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## ఎయిర్‌పోర్ట్ పనులు వేగవంతం చేయాలి

మొదటిపేజీ తరువాయి




ఈ క్రమంలో వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన భూ సేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డి తదితరులతో కలిసి వరంగల్ , ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఎయిర్ పోర్ట్‌లపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుమారు 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించిందని తెలిపారు. వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. అలాగే ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని డిఫెన్స్ (రక్షణ శాఖ) సివిల్ ఏవియేషన్ (పౌర విమానయాన శాఖ) , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాయని ఇందుకు సంబంధించి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై మరింత లోతైన అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై ఒక నివేదిక రూపొందించాలని సూచించారు.

# మహిళలకు విపక్షాలు వ్యతిరేకం

మొదటిపేజీ తరువాయి

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 131వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే, 298–230 ఓట్ల తేడాతో ఇది వీగిపోయింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కరవు భత్యం (డీఏ) 2 శాతం పెంచడానికి నిర్ణయం తీసుకుంది. దీనికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వం డీఏను సవరిస్తుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ భత్యాన్ని అందజేస్తారు. ఏటా జనవరి, జులైలో ఈ సవరింపు ఉంటుంది. అయితే ఈసారి డీఏ పెంపు ప్రకటన ఆలస్యమైంది. దాంతో ఉద్యోగుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. అలాగే ఈ క్యాబినెట్ సమావేశంలో సావరిన్ మారిటైమ్ ఫండ్ ఏర్పాటుకు కూడా ఆమోదం లభించింది. దీనికోసం రూ.13వేల కోట్లు కేటాయించనున్నారు. దీనికింద భారత జెండా నౌకలు, భారత్ నుంచి రాకపోకలు సాగించే నౌకలకు బీమా కవరేజీ అందించడమే లక్ష్యం. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో హర్మూజ్ జలసంధిలో రవాణా నౌకలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నిధిని ఏర్పాటుచేయడం గమనార్హం.

# పునర్వికకు పునర్జన్మ

మొదటిపేజీ తరువాయి

**ఖరీదైన ఇంజక్షన్‌కు లోకేశ్ సాయం**

అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ (ఎస్ఎంఏ టైప్–1) వ్యాధితో బాధపడుతున్న కర్నూలుకు చెందిన పునర్విక అనే చిన్నారికి శనివారం వైద్యులు రూ.16 కోట్ల విలువైన ఇంజెక్షన్ చేసినట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ మేరకు తాను ఇచ్చిన హామీ నెరవేరిందంటూ 'ఎక్స్'లో ఆయన పోస్టు పెట్టారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఈ చిన్నారికి ఇంజెక్షన్ కోసం రూ.16 కోట్లు అవసరమైన విషయం తెలిసిందే. దాతలు స్పందించి రూ.10 కోట్లు మేర సమకూర్చగా.. చిన్నారి తల్లిదండ్రులు 'ఎక్స్'లో చేసిన అభ్యర్థనకు స్పందించిన మంత్రి నారా లోకేశ్ . మిగతా రూ.6 కోట్లు సమకూర్చడం తన బాధ్యత అని ఆ కుటుంబానికి ఫిబ్రవరిలో హామీ ఇచ్చారు. ఈ మేరకు విదేశాల నుంచి జోల్ జెన్ స్మా ఇంజెక్షన్‌ను లోకేశ్ తెప్పించగా.. ఆయన సమక్షంలోనే హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో వైద్యులు శనివారం పునర్వికకు ఇంజెక్షన్ చేశారు. ఈ నేపథ్యంలో 'నా హామీ నెరవేరింది. పునర్వికకు ఈ రోజు ఇంజెక్షన్ చేశారు. నూరేళ్లు జీవించు చిట్టి తల్లీ' అని పేర్కొంటూ లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. తమకు అండగా నిలిచి, తమ పాప ప్రాణాల్ని కాపాడేందుకు సాయం చేసిన మంత్రి లోకేశ్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సోషల్ మీడియాలో పునర్వికను బతికించాలని డొనేషన్స్ పేరుతో మహా యజ్ఞమే జరిగింది. ఎట్టకేలకు ప్రభుత్వం సైతం దిగి వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన డోనేషన్‌తో పాటు ప్రభుత్వం సహాయం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ ముందుకు వచ్చారు. ఇంజక్షన్ అమెరికా నుంచి హైదరాబాద్ తెప్పించడానికి సాయం చేశారు. రూ. 16 కోట్లలో రూ. 10 కోట్ల విరాళాలు సేకరించగా.. మిగిలిన రూ.6 కోట్లు సమీకరించారు. పుర్విక భవిష్యత్తుకు సైతం హామీ ఇచ్చారు.

## మహిళా బిల్లును అడ్డుకోవడం దురదృష్టకరం

మొదటిపేజీ తరువాయి

50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ÷యోజకవర్గాల పునర్విభజన జరగాలని గతంలో చేసిన చట్టంలోనే ఉందని, దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరిగేలా మంచి ఫార్ములాను మోదీ తీసుకొచ్చారని అన్నారు. కానీ, 131వ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ చారిత్రక తప్పిదం చేసిందన్నారు. వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్నామనే నిరాశ, నిస్పృహ కాంగ్రెస్‌లో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మహిళలు, దక్షిణాది రాష్ట్రాలకు మేలు జరిగే బిల్లును అడ్డుకొని విపక్షాలు తప్పు చేశాయన్నారు. రాజకీయాల్లోకి రావాలనుకునే మహిళల ఉత్సాహంపై నీళ్లు చల్లారు. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సిందూర్‌ను కూడా అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రధాని మోదీని జాదుగర్ అంటూ అవమానించారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

## మొండికుంటలో పాయం వారి లైవ్ ఫిష్ షాప్ ప్రారంభం నేడే....

**అశ్వాపురం మండలం మొండికుంట:**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**




అశ్వాపురం మండల ప్రజలకు శుభవార్తగా మొండికుంట గ్రామంలో కొత్తగా "పాయం వారి లైవ్ ఫిష్ షాప్" ప్రారంభం కానుంది. ఈ షాప్ ప్రారంభోత్సవం (ఆదివారం) ఉదయం 9 గంటలకు మొండికుంట మెయిన్ రోడ్డులో ఘనంగా నిర్వహించనున్నారు.

**తాజా చేపలు -- హోల్సేల్ ధరల్లో అందుబాటులో:**

ఈ షాప్‌లో అన్ని రకాల తాజా చేపలు, రొయ్యలు మరియు వివిధ రకాల సీ ఫుడ్ హోల్సేల్ ధరలకు లభ్యమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేకంగా ప్రారంభ ఆఫర్‌గా కిలోకు కేవలం 190 నుంచే చేపలు అందించనున్నట్లు వెల్లడించారు.

**భారీ ఆర్డర్లకు ప్రత్యేక సదుపాయం:**

వివాహాలు, శుభకార్యాలు మరియు ఇతర వేడుకల కోసం పెద్ద మొత్తంలో ఆర్డర్లను తక్కువ ధరలకు సరఫరా చేసే సదుపాయం కూడా కల్పించినట్లు పేర్కొన్నారు.

**ప్రజలందరికీ ఆహ్వానం:**

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అశ్వాపురం మండల పరిసర ప్రాంత ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు పాయం అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకుడు పాయం రాజేష్ కోరారు.
ప్రో ,పాయం రాజేష్, పాయం వారి లైవ్ ఫిష్ షాప్
మొండికుంట, సంప్రదించవలసిన నెంబర్: 9505721955


# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**•తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 18, 2026;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం,



పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని 102 ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని,



విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు ప్రకాష్ రాజ్ రామలక్ష్మణులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కమిటీ వారుతెలి పారు.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18 బ్యూరో చీప్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

హిందూ సాంప్రదాయాలను అవహేళన చేసి మాట్లాడడం ప్రకాష్ రాజ్ కు అలవాటుగా మారిందని, వెంటనే ప్రకాష్ రాజును అరెస్ట్ చేసి జైలుకు పంపాలని బ్రాహ్మణ సంఘాలు డిమాండ్ చేశారు.

మహా భక్తురాలు భక్త శబరి సీతా రాములకు ఆరగించు నిమిత్తం పండ్లు ఇచ్చినప్పుడు ఆ పండ్లు ఎలా ఉన్నాయో రుచి చూసి ఇచ్చిన పండ్లను కూడా భక్త శబరి భక్తికి ఆనందిస్తూ ఎంగిలి చేసి ఇచ్చిన పండ్లను కూడా శ్రీరాముడు స్వీకరించి భక్తశబరిని అనుగ్రహించారని. భక్త శబరి గిరిజన మహిళ కావడం సీతారాముల పట్ల గిరిజన భక్తులకు ఉన్న భక్తి విశ్వాసాలను తెలియజేస్తోందని, ఇందుకు విరుద్ధంగా సినీ నటుడు ప్రకాష్ రాజ్ రామలక్ష్మణులకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించడం చూస్తుంటే, ప్రకాష్ రాజ్ కు విదేశీ మూటలు



అందుతున్నట్లు సందేహించాల్సి వస్తోందని, భారతీయ సాంప్రదాయాలను భక్తి విశ్వాసాలను అపహాస్యం చేసే విధంగా ప్రకటనలు చేస్తున్న ప్రకాష్ రాజును వెంటనే అరెస్ట్ చేసి అతని వెనుక ఉన్న విదేశీ శక్తుల ప్రమేయాన్ని విచారణ జరిగి, ప్రకాష్ రాజుకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామార్థుల. రవికుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# వాహనదారులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 18, 2026:**

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వేంపల్లి లో గల జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయ ఆవరణలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి మంచిర్యాల జిల్లా రవాణా అధికారి సిహెచ్. రంజిత్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో, లారీల డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో దాదాపు 200 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు, కంటి అద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో రక్షణ




ముఖ్యమని, ప్రతి వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో వేగ పరిమితి అనుసరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని తెలిపారు. ప్రజల రక్షణలో భాగంగా వాహనదారులు ఎలాంటి కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని, వాహనాలు నడిపే వారికి కంటిచూపు అత్యవసరమని, కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో అవసరం ఉన్నవారికి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. జిల్లాలో రహదారులపై లైట్లు, బ్లైండ్ స్పాట్లను గుర్తించి తగు ఏర్పాట్ల చేయడం జరుగుతుందని, సిగ్నల్ వ్యవస్థలను ఏర్పాటు చేసి



వాహనాలను నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. అనుభవానికి, ప్రమాదానికి సంబంధం లేదని, వాహనం నడిపి సమయంలో ఏకాగ్రతతో నడపాలని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, రాంగ్ రూట్ లో వాహనం నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం విజయవంతం.

**•మణుగూరు ప్రాజెక్టు పరిధిలో అవగాహన కార్యక్రమాలు**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు: ఐసిడిఎస్ మణుగూరు ప్రాజెక్టు పరిధిలోని మణుగూరు సెక్టార్ బెస్తగూడెం అంగన్వాడీ కేంద్రంలో అన్నారం, కొండాపురం ప్రాంతాల మూడు సెంటర్లు కలిసి పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఏప్రిల్ 3, 2026 నుండి ఏప్రిల్ 23, 2026 వరకు ఘనంగా ప్రోగ్రాం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ జి. సుశీల హాజరై మాట్లాడుతూ, 0 నుంచి 6 సంవత్సరాల పిల్లల పోషణ, మేధో అభివృద్ధి ఎంత ముఖ్యమో వివరించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాలను ప్లే-బేస్డ్ లెర్నింగ్ కేంద్రాలుగా బలోపేతం చేయడం, ప్యాకేజీ ఆహారాల వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కల్పించడం, పోషకాహారం ప్రాముఖ్యతపై ప్రజలకు తెలియజేయడం కార్యక్రమంలో ప్రధానంగా చోటుచేసుకున్నాయి.

ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం, సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు టి డబ్ల్యూ బి. శ్రావణి, సిహెచ్ కళావతి, వెంకటమ్మ, ఏఎన్ఎం జయ, ఆశా కార్యకర్తలు, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు -- రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలకు తెలియజేయునది ఏమనగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నాయని కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే నెల 13వ తేదీన పాలిసెట్ ప్రవేశ పరీక్ష జరగనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షకు సమగ్రంగా సిద్ధం కావడానికి ఈ శిక్షణా తరగతులు ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. అందువల్ల ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణా తరగతులు ప్రతి రోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7989103692 నంబర్ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# పి.ఎం. అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 18, 2026:**

పి.ఎం.--అజయ్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శనివారం ప్రధానమంత్రి అజయ్ పథకంలో ఎంపికైన జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతీ లోని రొమ్మిపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లు, వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు. పి. చంద్రయ్య, మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా మురుగు కాలువల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు,



పోషకాహారాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలను తెలుసుకున్నారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాలని, ప్రభుత్వ పథకాల అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అభిప్రాయాలను తెలుసుకుని, అందరూ పథకాల ప్రయోజనాలను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామాభివృద్ధి పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి అయ్యేలా అధికారులు



సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని మురుగునీటి పారుదల వ్యవస్థ నిర్వహణపై కిష్టాపూర్ పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వెలిపించారు. అంతకుముందు కుందారం గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద వేతన కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలకు త్వరలో పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం





**బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ Dr. బోగ శ్రావణి**

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఏప్రిల్ 18)**

జగిత్యాల జిల్లాలో పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (ఉపశాఖ) ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది.

ఈరోజు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ అరవింద్ ధర్మపురి గారితో కలిసి, కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తి వర్ధన్ సింగ్ గారిని న్యూ ఢిల్లీలోని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ప్రత్యేక పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటుపై విజ్ఞప్తి పత్రాన్ని అందించిన బిజెపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ ప్రతిపాదనపై గౌరవ మంత్రి గారు సానుకూలంగా స్పందించి, జగిత్యాల జిల్లాలో పాస్‌పోర్ట్ సేవల అవసరాన్ని గుర్తించి, త్వరలోనే ఉపశాఖ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేంద్రం ఏర్పాటుతో జగిత్యాల మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు పాస్‌పోర్ట్ సేవలు మరింత

## లక్ష్మీ గణపతి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యజమానిని సత్కరించిన మందడి శ్రీనివాసరావు

**జనసముద్రం యూత్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 19**




కూకట్పల్లి కే పి హెచ్ బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు 6వ ఫేస్ లోని అబ్దుల్ కలాం పార్కును శనివారం రోజున సందర్శించారు.. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఓనర్ పైలా గణేష్ పార్కులో ఉన్న ఓపెన్ జిమ్ మెయింటెనెన్స్ కొరకు లక్ష రూపాయల చెక్కును మందడి శ్రీనివాసరావు చేతుల మీదుగా అసోసియేషన్ సభ్యులకు విరాళంగా అందించడం జరిగింది.. ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు వారిని శాలువాతో సత్కరించారు.. అనంతరం మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ. గత పది ఏళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దుకున్నామని.నాడు నిర్మించుకున్న పార్కులు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడ అభివృద్ధి అన్న ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించుకున్న పార్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని. అందుకు ముందుకు వచ్చిన గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వేసవి తాపానికి శాంతి చేకూర్చే చందనోత్సవం... 27న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవం

**మల్కాజిగిరి18 ఏప్రిల్ (జన సముద్రం న్యూస్):**

వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఈ నెల 27వ తేదీన శ్రీ వెంకటేశ్వర స్వామివారి చందనోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే నిర్వహించే ఈ ప్రత్యేక ఉత్సవం, వేసవి తీవ్రతలో స్వామివారికి శీతలతను అందించేందుకు నిర్వహించే పవిత్ర సేవగా విశేష ప్రాధాన్యం పొందింది.



ఆలయ ప్రధాన అర్చకుడు ముడంబై వెంకట రమణాచార్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం 6 గంటలకు ప్రాభాత ఆరాధనతో కార్యక్రమాలు ప్రారంభమై, బాలభోగం నిర్వహించబడుతుంది. అనంతరం ఉదయం 7 గంటలకు విశ్వక్సేన ఆరాధన, రక్షాబంధనం, కళశారాధన నిర్వహించబడతాయి.

తదుపరి 108 లీటర్ల ఆవుపాలు, 108 కళశాలతో పంచామృతం, పుష్పాలు, ఫలరసాలు, పండ్లు మరియు ఉత్తరప్రదేశ్ నుండి ప్రత్యేకంగా సమర్పించే సుగంధ జలాలతో స్వామివారికి మహాభిషేకం ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం కుంభసంప్రోక్షణ జరిపి, చందన కాపు సేవను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.

ఈ పవిత్ర ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఈవో ఏ.బి. రవీంద్రారెడ్డి మరియు నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# సామాజిక ఆర్థిక సర్వే రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18**

మహబూబాబాద్ జిల్లా లో తెలంగాణలో సామాజిక, ఆర్థిక సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని జనగణన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ మండల ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ మహబూబాబాద్ మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి రామలింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో



2024 నవంబర్ నెలలో నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే కి సంబంధించిన రెమ్యునరేషన్ ఇంతవరకు చెల్లించకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నోసార్లు అధికారులకు విన్నవించుకున్నా ఇంతవరకు ఆ రెమ్యూనరేషన్ చెల్లింపు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి ప్రవీణ్, నాగరాజు, చాంప్ల, దబ్బా నరేష్, తల్లాడ శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, వీరబ్రహ్మం, రాజేశ్వర్, కొండ్లె రాము, రామకృష్ణ, సత్యవతి అన్నపూర్ణ, ప్రతిభ, గీతా వాణి, శివరంజని, సంధ్య, వాణి, రాజకుమారి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న డాక్టర్ సురేష్ నాయక్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

- తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు నాయక్......
- గూగులోత్ కిషన్ నాయక్ ..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18**

మహబూబాద్ జిల్లా కేంద్రంలో డా,, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు గిరిజన సామాజిక చైతన్య వేదిక గుగులోత్ కిషన్ నాయక్ సారాధ్యంలో.......
ఉస్మానియా మెడికల్ పీజీ విద్యార్థి సురేష్ నాయక్ మృతికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డా,, బి.ఆర్ అంబేద్కర్
విగ్రహం ముందు దళిత గిరిజన ప్రజా సంఘాలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. మహబూబాబ్ నగర్ జిల్లాకు చెందిన. గిరిజన నిరుపేద కుటుంబానికి చెందిన డా,,సురేష్ నాయక్



శుక్రవారం ఉదయం ఉస్మానియా మెడికల్ కాలేజీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నకు సురేష్ నాయకును అక్కడున్న సీనియర్లు ప్రతిరోజు కుల వివేక్షిత చూయిస్తూ మానసిక వేదనకు గురిచేస్తూ అనేక అవమానాలు చేస్తూ 3 నెలల నుంచి ఎన్నో ఇబ్బందులు పెడుతూన్నా అక్కడ ఉన్నటువంటి హెచ్ ఓ డి, ప్రిన్సిపాల్ హెచ్ ఆర్ సంబంధిత సీనియర్ల పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లంబాడి విద్యార్థి అయినందునా పట్టించుకోకపోవడం ఆయన మృతి కారణమైంది. తక్షణమే నిర్లక్ష్యం వహించినా ప్రిన్సిపాల్ హెచ్ ఓ డి హెచ్ ఆర్ మరియు సీనియర్ విద్యార్థుల పైన ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ కేసుతో పాటు ర్యాగింగ్ చట్టంతో పాటు హత్య నేరం చట్టం కేసులన్ని పెట్టి కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన నిరుపేద మెడికల్ విద్యార్థి సురేష్ కుటుంబానికి ఆదుకోవాలని వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.గత మూడు సంవత్సరాల క్రితం కూడా వరంగల్లోని కాకతీయ మెడికల్ కాలేజీలో డా. ప్రీతి అనే లంబాడి ముద్దుబిడ్డను కూడా వేధింపులకు గురిచేసి మృతికి కారకులైన వారి పై
ఆ సంఘటన మీద కూడా నేటికి ఎటువంటి చర్యలు లేవు కావున ప్రభుత్వం బాధ్యత వహిస్తూ చనిపోయిన సురేష్ కుటుంబానికి ఆదుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంఘాలు ప్రజాయుద్ధం తప్పదు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు.సిపిఐ ఎంఎల్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, అడ్వకేట్ భూఖ్య మోహన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సురుగు ఐలయ్య, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు పోలిపాక ఎంకన్న,భూక్య.రాజేష్,లకవతి కిషన్,కిస్తూ,చందు,రవితేజ తదితరులు పాల్గొన్నారు

## మినీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం:: ప్రాంతీయ సమన్వయ పి.రత్నకుమారి

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్.18**

తెలంగాణ గిరిజన మినీ గురుకులంలో (బాలికల) మరిపెడ మండలం మరియు కొత్తగూడ – గంగారాం ఉమ్మడి మండలం గోవిందాపూర్ పరిధి ప్రాంతం వారికి 2026–27విద్యా సంవత్సరమునకు 1 తరగతి (ఆంగ్ల మాధ్యమం) ప్రవేశాలకు 6 సంవత్సరాల వయస్సు కలిగిన బాలికలకు 1 తరగతికి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహబూబాబాద్ ప్రాంతీయ సమన్వయ పి.రత్నకుమారి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.మరిపెడ మినీ గురుకులం 1 తరగతిలో 30 సీట్లు , మరియు బ్యాక్లాగ్ వేకెన్సీలు 2 వతరగతిలో 04 సీట్లు , 5 వతరగతిలో 05 సీట్లు, కలవని, గోవిందాపూర్ మినీ గురుకులంలో



ఒకటవ తరగతిలో 30 సీట్లు , మరియు బ్యాక్లాగ్ వేకెన్సీలు 5 వతరగతిలో 20 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.మినీ గురుకులం ఉన్న మండలంలో వాళ్లకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. సీట్ల ఎంపిక విధానం పి ఓ ఐ టి డి ఏ ఎటురునాగారం సమక్షంలో లాటరీ తీయబడునని ఎంపికైన విద్యార్థులకు ఉచిత భోజనం వసతి , నోటు పుస్తకాలు మరియు బెడ్ షీట్స్ దుస్తులు మరియు టెక్స్ట్ బుక్స్ తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించబడునని తెలిపారు. తేది.19.04.2026 నుండి 05.05.2025 లోపు మండల మరియు ఇతర మండలాలకు చెందిన వారు నేరుగా మినీగురుకులం లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు హెచ్ఎం మినీ గురుకులంని నేరుగా సంప్రదించగలరని అన్నారు.

# హెల్మెట్ లేని వారికి గులాబీ పువ్వుతో అవగాహన

- సీఐ పులి రమేష్ ప్రత్యేక కార్యక్రమం

**ఎల్కతుర్తి ఏప్రిల్ 18 (జనసముద్రం)**

హన్మకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి పోలీస్ సర్కిల్ పరిధిలో “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించబడింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల పరిపాలన కార్యక్రమంలో భాగంగా ఎల్కతుర్తి బస్టాండ్ సర్కిల్ వద్ద సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా హెల్మెట్ ధరించని వాహనదారులకు



సీఐ పులి రమేష్ గులాబీ పువ్వులు అందజేసి, షాలువాతో సత్కరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.శిక్షలకంటే అవగాహన ముఖ్యం అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం సీఐ మాట్లాడుతూ హెల్మెట్ ప్రాణాలను కాపాడే ముఖ్య రక్షణ సాధనం అని పేర్కొంటూ, ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.“అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి పోలీస్ సిబ్బంది ఏఎస్సై ఉబేదుల్లా, వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ బక్కయ్య, భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్స్ విఖిల్, స్వరూప, జ్యోతి, సుప్రియతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలి.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

శనివారం భద్రాచలంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ ను భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకుని, పోలవరం జిల్లాలోని ఎటపాక,చింతూరు ప్రాంతాల్లో జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనను సమర్పించారు.పోలవరం జిల్లా ఏర్పాటుతో రంపచోడవరం జిల్లా కేంద్రంగా మారిన తరువాత, చింతూరు, వి.ఆర్.పురం, కునవరం, యేటపాక మండలాల ప్రజలు న్యాయసేవలు పొందడానికి రంపచోడవరం వరకు 100 కిలోమీటర్లకు పైగా అడవి మరియు ఘాట్ రోడ్ల ద్వారా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ ప్రాంతాలు ప్రధానంగా ఆదివాసీ ప్రజలు



**హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ కు వినతి పత్రం అందిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు**

నివసించే షెడ్యూల్డ్ ఏరియాగా ఉండటంతో, వారికి సులభంగా న్యాయసేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని బార్ సభ్యులు ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో యేటపాక లేదా చింతూరు ప్రాంతాల్లో ఒక జేఎఫ్సిఎం కోర్టును ఏర్పాటు చేయాలని, అప్పటి వరకు తాత్కాలికంగా వారానికి రెండు సార్లు క్యాంప్ కోర్టును నిర్వహించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని గౌరవ న్యాయమూర్తి గారిని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కొడాలి శ్రీనివాసన్ , ప్రధాన కార్యదర్శి శ్రీ పుసాల శ్రీనివాస చారి, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు పోకల మోహన్ కృష్ణ, పడిసిరి శ్రీనివాసరావు, రామకృష్ణ, సురేష్, రాజేష్, ఆశ్రిత మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే న్యాయపాలిక ధ్యేయం కావాలి

- జిల్లా జడ్జి మహమ్మద్ అబ్దుల్ రఫీ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18**

మహబూబాబాద్ జిల్లా లో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు, ప్రాసిక్యూటర్లు మరియు న్యాయమూర్తులు పనిచేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ పిలుపునిచ్చారు.
శనివారం జిల్లా కోర్ట్ ప్రాంగణంలో పోలీస్, ప్రాసిక్యూటర్లు మరియు న్యాయమూర్తుల తో




సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరారోపణ రేటు తో పోలిస్తే నేర నిర్ధారణ రేటు తక్కువతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోకుండా కట్టుదిట్టమైన నేరారోపణ పత్రాలను కోర్టులలో దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించారు. ప్రస్తుత ఏడాది తదుపరి జాతీయ లోక్ అదాలత్ చాలా దూరంలో జూన్ 20 న ఉన్నందున్న ఎక్కువగా కేసులు పరిష్కారమయ్యేలా పోలీస్ యంత్రాంగం కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయ మూర్తులు స్వాతి మురారి, ధీరజ్ కుమార్, ఏ. కృష్ణ తేజ్, జాయింట్ కలెక్టర్ ( రెవిన్యూ ) అనిల్ కుమార్ మహబూబాబాద్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతి రావు, తొర్రురు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కృష్ణ కిషోర్, కోర్ట్ ముఖ్య పరిపాలన అధికారి ఎం. క్రాంతి కుమార్, పోక్సో పబ్లిక్ ప్రాసెక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య, జిల్లా పరిధిలో ని సీఐ లు, ఎస్సై లు పాల్గొన్నారు.

## లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ సిబ్బందిని అభినందించిన మాజీ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 19**

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ ను శుద్ధి కార్యక్రమాన్ని జి హెచ్ ఎం సి శానిటేషన్ విభాగానికి చెందిన ఏఈ, డిఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్, సమీప కాలనీల ప్రజలు, వాకర్స్ తో కలసి పరిశీలించి, లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ మరియు ఒరాకిల్ వాలంటీర్స్ సంయుక్తంగా వాకింగ్ ట్రాక్ శుద్ధి కార్యక్రమం చేస్తున్న వారిని అభినందించిన హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ, వాకింగ్ ట్రాక్ శుభ్రంగా ఉంటే, నడకకు వచ్చే వారికి




ఆహ్లాదకరమైన మరియు స్వచ్ఛమైన గాలి లభిస్తుంది. ఇది శ్వాసకోస సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. పేరుకుపోయిన చెత్తను తొలగించడం వల్ల దోమలు, ఈగలు మరియు ఇతర కీటకాలు వ్యాపించకుండా ఉంటాయి. దీనివల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుంది, ట్రాక్ మీద ప్లాస్టిక్ వ్యర్థాలు, రాళ్లు లేదా ఇతర అడ్డంకులు లేకపోతే నడిచేటప్పుడు పడిపోయే ప్రమాదం ఉండదు, ముఖ్యంగా వృద్ధులకు ఇది చాలా ముఖ్యం. ఆహ్లాదకరమైన మరియు నీటుగా ఉన్న పరిసరాలు ఒత్తిడిని తగ్గించి, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. వ్యర్థాలు నీటిలో కలవకుండా ఉండటం వల్ల చెరువులోని జీవరాశులు సురక్షితంగా ఉంటాయి భూగర్భ జలాలు కలుషితం కాకుండా ఉంటాయి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శానిటేషన్ డిఈ శంకర్ గణేష్, ఏఈ బంసి పాటిల్, ఎస్ ఆర్ పి సత్యనారాయణ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, సమీప కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, సమయపాలన ప్రతి పోలీసుకు తప్పనిసరి.....





- శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం..
- చట్టం అందరికీ సమానం --- ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్....

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్18( జన సముద్రం న్యూస్):-**

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు నిర్వహించిన పరేడ్ కార్యక్రమానికి ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్ హాజరై గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన పోలీస్ సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం మరియు ఆరోగ్య పరిరక్షణపై పలు సూచనలు చేశారు. ప్రతి పోలీసు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో పనిచేయాలని సూచించారు.శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, చట్టాలపై అవగాహన కూడా అవసరమని పేర్కొన్నారు. చట్టం అందరికీ సమానంగా అమలులో ఉండేలా కృషి చేయాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వారికి ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు.
విధులను నిర్వర్తించే సమయంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ జర్జ్, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎసై లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ నెలకొల్పండి...

**ఉక్కు శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామికి సీఎం రేవంత్ రెడ్డి వినతి..**

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18**

మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ (ఉక్కు పరిశ్రమ) ఏర్పాటు చేయాలని ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో విజ్ఞప్తి చేశారు.
గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో ఉక్కు కొరత తగ్గడం తోపాటు, పర్యావరణానికి మేలు కలుగుతుందని తెలిపారు. ఢిల్లీలో కేంద్రఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి కుమారస్వామి, ఉక్కుశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్--2047 విజన్‌లో భాగంగా రూపొందించిన పారిశ్రామిక ప్రతిపాదనలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు. తెలంగాణలో పాత వాహనాల స్క్రాప్‌తో ఉక్కును రీసైక్లింగ్ చేసే పరిశ్రమ ఏర్పాటు చేయాలని



కేంద్ర మంత్రులకు సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, కేంద్ర ప్రాజెక్టుల సమన్వయ ప్రత్యేక కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, భీమారంలో బడిబాట ర్యాలీ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా సిరిపురం మధుకర్ ఏప్రిల్ 18,2026:**

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్టు, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని భీమారం మండల విద్యాధికారి శ్రీనివాసరావు అన్నారు, శనివారం రోజున భీమారంలో బడిబాట అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెరుగైన విద్య అనేది ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుందని, ప్రతి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు




సూచించారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఏ ఎస్ రావు నగర్ ఉచిత సమ్మర్ స్కేటింగ్ క్లాసులు

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా

**18ఏప్రిల్ (జనసముద్రం న్యూస్ ):**

ఈసీఐఎల్, ఏ ఎస్ రావు నగర్ పరిసర ప్రాంతంలో వేసవి సెలవుల్లో పిల్లలకు ఉచిత స్కేటింగ్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు కోచ్ కన్నా గౌడ్ తెలిపారు. ఏఎస్ రావు నగర్ హుడా పార్కులోని స్కేటింగ్ గ్రౌండ్లో నిర్వహించడం జరుగుతుంది. ఎండాకాలంలో సమయం వృథా చేసుకోకుండా ఏదో ఒక ఆక్టివిటీ ఉండాలని ఇది ఒక సువర్ణ అవకాశం అని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6:00 నుంచి 7:00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది . మరిన్ని వివరాల కొరకు 9949743152 తెలిపారు.



## తమిళనాడు ఎన్నికల బందోబస్త్ నేపథ్యంలో హోంగార్డులకు మెడికల్ కిట్లు, డ్రై ఫ్రూట్స్ పంపిణి.....

- ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి...
- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు....

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18( జనసముద్రం న్యూస్ ):-**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా నుండి విధులకు వెళ్తున్న 18 మంది హోంగార్డ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెడికల్ కిట్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో కూడుకున్నవని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ



క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, రంగా నాథ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఆర్ఎసై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూగర్భ ఆస్తులకు నష్టం కలవకుండా పటిష్ట చర్యలు....

**- భూగర్భ తవ్వకాలు జరిపే ముందు సీబియుడి యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి......**

**- రోడ్డు తవ్వకాల విషయంలో ముందస్తు సమాచారం సంబంధిత అధికారులకు అందించాలి.....**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18( జనసముద్రం న్యూస్ ):-**

శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యుత్, నీటిపారుదల, టెలికాం), టి ఫైబర్ ,గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ అటవీ ,ఇంట్రా గ్రిడ్ అధికారులతో నుండి భూగర్భ ఆస్తులకు నష్టం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖలకు అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబిడ్ అప్ ఈ యాప్‌ను భారత ప్రభుత్వం (డోట్ ) రూపొందించింది. దీని ప్రధాన లక్ష్యం డిగ్గింగ్ (తవ్వకం) సమయంలో భూగర్భ లైన్లు దెబ్బతినకుండా కాపాడటం.తవ్వకం ముందు సమాచారం ఇవ్వడం ఎక్కడ తవ్వకం చేయబోతున్నారో ముందుగా యాప్ లో నమోదు చేయవచ్చు. అని తెలిపారు. భూగర్భ సదుపాయాల వివరాలు తెలుసుకోవడం ద్వారా ఆ



ప్రాంతంలో ఉన్న ఫైబర్ కేబుల్స్,గ్యాస్ పైపులు,నీటి లైన్లు ,వంటి వివరాలు తెలుసుకోవచ్చు అని అన్నారు.

భూగర్భ ఆస్తులకు (పైప్‌లైన్‌లు, కేబుల్స్, పునాదులు) నష్టం కలగకుండా తవ్వకాలు జరపడం చాలా ముఖ్యమని దీనికోసం తవ్వకాలకు ముందే భూగర్భ యుటిలిటీ మ్యాపింగ్ (జీపీర్ వంటి సాంకేతికతతో) ఉపయోగించి, అధికారులు, సంబంధిత సంస్థల అనుమతులు తీసుకోవాలన్నారు. మానవీయ పద్ధతిలో జాగ్రత్తగా తవ్వడం, నిపుణుల పర్యవేక్షణ, మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం తప్పనిసరి. గా వివరించారు. భూగర్భ ఆస్తుల రక్షణకు తీసుకోవాల్సిన ముఖ్యమైన చర్యలపై తవ్వకం చేపట్టే ప్రదేశంలో ఉన్న భూగర్భ కేబుల్స్, పైపులైన్ల సమాచారాన్ని (జీపీర్ ఉపయోగించి ముందుగానే గుర్తించాలన్నారు. అనుమతులపై సంబంధిత ప్రభుత్వ శాఖలు (విద్యుత్, నీటిపారుదల, టెలికాం) నుండి అనుమతులు మరియు మ్యాప్‌లను సేకరించుకోవాలని. సూచించారు. యంత్రాలను (జేసీబీ ) వాడే ముందు, భూగర్భ వస్తువులున్నట్లు అనుమానం ఉన్న చోట చేతితో (మనుషులతో) జాగ్రత్తగా తవ్వాలని సూచించారు.



**-నిపుణులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో మాత్రమే ఇటువంటి పనులు జరగాలి....**

అప్రమత్తతలోభాగంగా తవ్వకం ప్రదేశంలో హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు.

తవ్వకాలు జరిపేటప్పుడు చట్టపరమైన నిబంధనలను పాటించడం, ప్రజల భద్రతను (ప్రభుత్వ ఆస్తులతో సహా) కాపాడడం మన కర్తవ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి పి వో యాదయ్య, జిల్లా అటవీ అధికారి జోజీ ,. ఈ.డి.యం సందీప్ టి ఫైబర్ మేనేజర్ ఈశ్వర్, టి ఫైబర్ డి ఈ అవినాష్, టి ఫైబర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రామ్, మిషన్ భగీరథ అధికారి సంపత్, గ్రిడ్ అధికారి నాగభూషణం,

# ఈ నెల 19వ తేదిన ఖమ్మంలో జరగబోయే బి.ఆర్.ఎస్ పార్టీ మినీ ప్లీనరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి-

**•మాజీ ఎమ్మెల్యే & ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్...!**

**•వేదిక:మమతా కాలేజీ గ్రౌండ్స్- ఖమ్మం పట్టణం**

**•తేదీ & సమయం: 19/04/2026, సా: 05:00గం.లకు.**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18**

ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులకు నమస్కారం, ఈనెల 27వ తేదీన జరగబోయే బి ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి ముందుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈనెల 19వ తేదీన ఖమ్మం పట్టణంలోని మమతా కాలేజీ గ్రౌండ్ లో బి ఆర్.ఎస్ పార్టీ మినీ ప్లీనరీ కార్యక్రమం నిర్వహించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు ఈ



యొక్క మినీ ప్లీనరీ కార్యక్రమానికి బి ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. కావున ఇల్లెందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు టౌన్, ఇల్లందు మండలం, కామేపల్లి, టేకులపల్లి, గార్ల, బయ్యారం మండలాల బి ఆర్.ఎస్ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బి ఆర్.ఎస్ పార్టీ అభిమానులందరూ పాల్గొని ఈ యొక్క మినీ ప్లినరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాను.

# ఆపన్న హస్తం అందిస్తున్న శ్రీ కోదండ రామాలయ సేవా సమితి. సోను సూద్ ఫౌండేషన్

**మహబూబాబాద్ జిల్లా**

**జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండలం ఏప్రిల్ 18.**

గంగారం మండలంలోని కోమట్ల గూడెం గ్రామానికి చెందిన గోమాస తిరుపతమ్మ కు శ్వాసకోశ సంబంధిత సమస్యతో బాధపడుతున్నందున ఈ విషయం తెలుసుకున్న శ్రీ కోదండరామలయ సేవా సమితి చైర్మన్ సైఫా సురేష్ వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్ మరియు కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కోమట్ల గూడెం శ్రీ కోదండ రామాలయంలో బాధిత మహిళకు సినీ హీరో సోను సూద్ ఫౌండేషన్ ద్వారా అందించిన ఐదవ ఆక్సిజన్ మిషను అందించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కోదండ రామాలయం సేవా సమితి చైర్మన్ సైఫా సురేష్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో సోనుసూద్ సేవలు క్రమంగా గ్రామ గ్రామాలకు విస్తరింప చేస్తున్నామని మారుమూల ప్రాంతంలో ఎటువంటి సేవలకైనా కోదండ రామాలయం కమిటీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు ఎప్పటికీ గ్రామంలోని గుగ్గిల లక్ష్మయ్య సునారి లక్ష్మయ్య గంగారం గ్రామానికి చెందిన మెంతిని సారక్క లకు



ఆక్సిజన్ మిషన్లను అందించడం మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు సిటీకి సుధీర ప్రాంతంలో ఉన్నందున వారికి ఏ సమయంలో ఏ ఆపద వస్తుందో తెలియదని గ్రామంలో అంబులెన్స్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయంలో ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గొగ్గల లక్ష్మయ్య దుర్గం సమ్మయ్య దుర్గం వేణు దుర్గం కృష్ణ సైఫా రామచందర్ తాళ్ల కుమార్ గిరిగాని రవి ఆలయ పూజారి సునారి వెంకటేశ్వర్లు గోగల దిలీప్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి.- అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

యాసంగి 2025-26 ధాన్యం కొనుగోలు పై అదనప కలెక్టర్ వేణుగోపాల్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్లర్లు, ఎఫ్సీఐ అధికారులు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, అప్రమత్తతతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సుమారు 83,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాణ్యత ప్రమాణాల ప్రకారం పరిశీలించి, అర్హమైన ధాన్యానికి మాత్రమే కొనుగోలు పత్రాలు, టోకెన్లు జారీ చేయాలని సూచించారు. నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లు రైతులు తెస్తున్న ౹ా=-126 వరి రకం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ రకంలో పిన్‌పాయింట్ డ్యామేజ్ సమస్య కారణంగా ఎఫ్‌సీఐ వద్ద



బియ్యం ఆమోదం పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు తెలియజేశారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్‌సీఐ వద్ద బియ్యం సజావుగా ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న సంస్థలు రైతులకు తగిన సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ఉన్న నేపథ్యంలో రైతులు ఎండల సమయంలో కేంద్రాలకు రాకుండా, వాతావరణం చల్లబడిన తర్వాత ధాన్యాన్ని తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారు.



రైస్ మిల్లర్లు తమ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతికి అవసరమైన హమాలీలు, గోదాం స్థలాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు వరి కొనుగోలు సిబ్బందికి శిక్షణ అందించి, సమన్వయంతో పని చేస్తూ కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు .ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ విద్య చందన, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ. ప్రేమ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి త్రినాధ్ బాబు, జిల్లా సహకార అధికారి రాజశేఖర్, ఎఫ్‌సీఐ అధికారులు వెంకట రమణ, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సి, సి కెమెరా టెక్నీషియన్ మృతి,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 18,2026:**

జైపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సిసి కెమెరాలు బిగింపు కొరకు వచ్చి , పనులు నిర్వహిస్తుండగా స్టాండ్ పై నుండి కింద పడి తోగటి శివ, అనే 29 సంవత్సరాల యువకుడు మృతి చెందినట్లు జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ మాట్లాడుతూ మైక్రోచ్ కంప్యూటర్ షాప్ యజమాని ఆర్. రమేష్ అనే వ్యక్తికి జైపూర్ మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో సీసీ కెమెరాల బిగింపు కాంట్రాక్టు వచ్చినందున, ఆ యొక్క పనిని చేయుటకు తోగటి శివ, రాజశేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు వచ్చి పనులు నిర్వహిస్తుండగా 17-04-2026 తేదీన స్టాండ్ పై నుండి కింద పడిపోవడంతో, అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో వెంటనే 108 అంబులెన్స్ లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారని,



కాంట్రాక్టర్ రమేష్ సరైన చర్యలు తీసుకుపోవడం వలన తమ సోదరుడు మృతి చెందాడని మృతిని అన్న తోగటి విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# 7 రోజుల సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి......

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు....**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18( జన సముద్రం న్యూస్):-**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ,



చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలునిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో





వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఓ సురేష్ , గృహ నిర్మాణ శాఖాధికారి మాణిక్యం, డిడబ్ల్యుఓ హేమ భార్గవి, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# రవికుమార్ కుటుంబానికి సాహిత్య సమాఖ్య

**•రూ.56 వేల ఆర్థిక సహాయం అందజేత**



**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 18, అనంతపూర్**

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆంధ్రజ్యోతి కల్చరల్ రిపోర్టర్ గొల్ల దాసరి రవికుమార్ కుటుంబానికి అనంత సాహిత్య సాంస్కృతిక సమాఖ్య అండగా నిలిచింది. సమాఖ్య ఆధ్వర్యంలో రూ.56,000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి చేయూతనిచ్చారు.

ప్రఖ్యాత సాహితీవేత్త, మానవతావేత్త డా. శాంతి నారాయణ, తరిమెల అమర్నాథ్ రెడ్డి, డా. రాధేయ, ప్రజాశక్తి రవిచంద్ర, కొత్తపల్లి సురేష్ నాయకత్వంలో సాహిత్య, సాంస్కృతిక, పత్రికా రంగాలకు చెందిన పలువురు కళ్యాణదుర్గం రోడ్డులోని రవికుమార్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు.

ఈ సందర్భంగా రవికుమార్ కుమార్తెల విద్యాభ్యాసానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి సాహిత్య, పత్రికా రంగాల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ శాస్త్రి, మధురశ్రీ, అడవాల శేషగిరి రాయుడు, డా. జెన్నే ఆనంద్, సీనియర్ పాత్రికేయులు మార్కండేయులు, ఏమినేని రవిచంద్ర, పయ్యావుల ప్రవీణ్, జంబుల రమేష్ రెడ్డి, అనంతసీమ డేవిడ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# మెదక్‌లో రోడ్డు భద్రతా చైతన్య రథం ప్రారంభం..,..

**- ప్రతి ప్రయాణం సురక్షితం కావాలి......**

**- మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.....**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18( జన సముద్రం న్యూస్ ):-**

రోడ్డు ప్రమాదాల నివారణకు మెదక్ జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో





భాగంగా “అరైవ్ అలైవ్” రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభించిన చైతన్య రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటిస్తూ గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనుందని, ముఖ్యంగా జనసంచారం అధికంగా ఉండే జంక్షన్‌లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారని, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటడం, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించడం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై ప్రజలకు వివరణ ఇవ్వనున్నారు. అదే సమయంలో సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్‌లో



ప్రయాణం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని పూర్తిగా కూదుపేసే ప్రమాదమని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు అత్యవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అవగాహనతో పాటు నియమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎఆర్ డియస్పి రంగా నాథ్, సీఐ లు మహేష్, జర్జ్, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ లు శైలందర్, రామకృష్ణ, ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్కంఠ పోరులో ఢిల్లీదే గెలుపు

## రాహుల్, స్టబ్స్ హాఫ్ సెంచరీలు..





బెంగళూరు: ఐపీఎల్ 2026లో భాగంగా ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 19.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కేఎల్ రాహుల్ (57; 34 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సలు), ట్రిస్టన్ స్టబ్స్ (60లి; 47 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అక్షర్ పటేల్ (26 రిటైర్డ్ హార్ట్; 19 బంతుల్లో 3 ఫోర్లు) అయ్యాడు. చివర్లో డేవిడ్ మిల్లర్ (22లి; 10 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సలు) దూకుడుగా ఆడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఆర్సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ 3, కృనాల్ పాండ్య ఒక వికెట్ పడగొట్టారు.

ఢిల్లీ విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు అవసరం కాగా.. తొలి రెండు బంతుల్లో (రొమారొయో షెఫర్డ్ బౌలర్) రెండు రన్స్ వచ్చాయి. దీంతో ఉత్కంఠ మరింత పెరిగింది. తర్వాత డేవిడ్ మిల్లర్ వరుసగా రెండు సిక్సలు కొట్టడంతో స్కోర్లు సమయ్యాయి. ఐదో బాల్‌కు బౌండరీ రావడంతో ఢిల్లీ విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల్లో ఢిల్లీకిది మూడో విజయం. ఆరు మ్యాచ్‌ల్లో ఆర్సీబీకిది రెండో ఓటమి.

తొలుత ఆర్సీబీ బ్యాటర్లలో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (63; 38 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సలు) రాణించాడు. సాల్ట్ మెరుపులతో 9 ఓవర్లకు 90/1తో బలమైన స్థితిలో కనిపించిన ఆర్సీబీ తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయి ఊహించిన దాని కన్నా తక్కువ స్కోరుకే పరిమితమైంది. టిమ్ డేవిడ్ (26; 17 బంతుల్లో), కోహ్లీ (19), పడిక్కల్ (18), జితేశ్ (14), కృనాల్ పాండ్య (12), రజత్ పటిదార్ (8) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. ముకేశ్ కుమార్‌కు ఒక వికెట్ దక్కింది.

# చెన్నై సూపర్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం







హైదరాబాద్: ఐపీఎల్ 2026లో భాగంగా ఉప్పల్ స్టేడియం వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 194 పరుగులు చేసింది. అనంతరం ఛేదనకు దిగిన చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లకు 8 వికెట్లు నష్టపోయి 184 పరుగులు మాత్రమే చేసింది. మ్యాథ్యూ షార్ట్ (34; 30 బంతుల్లో 3 ఫోర్లు) టాప్ స్కోరర్, ఆయుష్ మాత్రే (30; 13 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్స్), సర్ఫరాజ్ ఖాన్ (25), శివమ్ దూబె (21) ఫర్వాలేదనిపించారు. సంజు శాంసన్ (7), రుతురాజ్ గైక్వాడ్ (19) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. హైదరాబాద్ బౌలర్లలో ఎషాన్ మలింగ 3, నితీశ్ కుమార్ 2, ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్, శివాంగ్ కుమార్ తలో వికెట్ తీసుకున్నారు. కోహ్లీపై ట్రోలింగ్.. జర్మనీ మోడల్ రియాక్షన్ అంతకు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్‌లో అభిషేక్ శర్మ (59; 22 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సలు), హెన్రిచ్ క్లాసెన్ (59; 39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సలు) హాఫ్ సెంచరీలతో అలరించారు. ట్రావిస్ హెడ్ 23 ఫర్వాలేదనిపించాడు. ఇషాన్ కిషన్ (0), అనికేత్ వర్మ (2), నితీశ్ కుమార్ (12), సలీల్ అరోరా (13) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లలో జేమీ ఓవర్టన్, అన్షుల్ కాంబోజ్ తలో 3, ముకేశ్ చౌదరి 2, గుర్జప్నీత్ సింగ్ ఒక వికెట్ తీసుకున్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం,ఏప్రిల్,19,2026

# యార్లగడ్డ వెంకట్రావు సేవా స్ఫూర్తితో పొట్టిపాడులో చలివేంద్రం ప్రారంభం




**పొట్టిపాడు (గన్నవరం నియోజకవర్గం): జనసముద్రం ప్రతినిధి సురేష్**
స్థానిక గ్రామంలో పొట్టిపాడు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రముఖులు ఘనంగా ప్రారంభించారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సేవా స్ఫూర్తితో, యలమర్తి అర్లప్ప మరియు గుడ్డేటి సుధాకర్ జ్ఞాపకార్థం తో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ కార్యక్రమానికి యార్లగడ్డ సతీష్ బాబు, ఉంగుటూరు మండల అధ్యక్షులు కొలుసు రవీంద్ర, కుందేటి చంద్రశేఖర్,ూజూ చైర్మన్ అట్లూరి జోషి మధు, గుడ్డేటి సునీత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి నిఖిల్ ముందుండి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

**పాల్గొన్న వారు:**
గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసరి రవి, మహిళా అధ్యక్షురాలు పొదిలి మధులత, విద్యా కమిటీ చైర్మన్ కాండ్రు రమేష్, ఎక్స్ ఎంపీటీసీ కడియాల శ్రీను, ఎక్స్ సర్పంచ్ గుండపనేని శ్రీధర్, సర్పంచ్ కత్తుల బోస్, సీతయ్య, తమలం నాని మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న ఒంటిమిట్టలో శ్రీ సీతమ్మవారి జయంతి మహోత్సవం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 18:**
రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఏప్రిల్ 25వ తేదీన శ్రీ సీతమ్మవారి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పర్వదినం సందర్భంగా ఆలయం భక్తి పరవశంతో నిండిపోనుంది.

ఈ సందర్భంగా 25వ తేదీ శనివారం సాయంత్రం 5.30 గంటల నుండి 7.30 గంటల వరకు పలు వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. కార్యక్రమాలు ఆలయ ప్రదక్షిణతో ప్రారంభమై, భగవత్ అనుజ్ఞ, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారి విశేష ఆరాధన, అమ్మవారికి వసంతిక పూజ, సహస్రనామార్చన భక్తిశ్రద్ధలతో సాగుతాయి.

తదనంతరం నివేదన, మహా మంగళహారతి, వేదస్వస్తి, సాత్తుమొరకార్యక్రమాలనుఘనంగా నిర్వహించనున్నారు. ఈ పుణ్యదినాన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతమ్మవారి అనుగ్రహం, కృపాకటాక్షాలను పొందాలని టిటిడి ఆకాంక్షిస్తోంది.

# బడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని.





**మైలవరం ఏప్రిల్ 18: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
జి.కొండూరు మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జి.కొండూరు మండల కేంద్రము లో నిర్వహించిన బడి పిలుస్తొంది ర్యాలీ లో రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియు ఇతరులతో కలిసి పాల్గొన్నారు,

ఈ కార్యక్రమంలో ఇందిరా మాట్లాడుతూ ప్రతి బిడ్డకు విద్య మనందరి భాధ్యత అని తెలిపారు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ విద్యాశాఖ లో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి, ఎన్నో అడ్డంకులను అధిగమించి మెగా డిఎస్సీ వేస్తామని హామీ ఇచ్చి దానిని నేరవేర్చరన్నారు,

ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ఎంపీడీవో అధికారి ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లి మండలంలో ప్రీమాన్సూన్ డ్రై షోయింగ్ పైవిస్తృత ప్రచారం





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18**
లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎల్నినో(వేడి వాతావరణం)నీ దృష్టిలో ఉంచుకొని ప్రీమాన్ షోయింగ్ పైన వాడవాడలా మైక్ తో విస్తృత ప్రచారం చేయడం జరిగింది

ఖరీఫ్ సీజన్ కు ముందు 30 రకాలు విత్తనాలు 15 కేజీలు, విత్తనాలు ఒక ఎకరాలు వేసుకున్నట్లయితే భూమి యొక్క సారాన్ని పెంచి ప్రధాన పంట యొక్క దిగుబడిని పెంచుకోవచ్చు అలాగే వర్షాధార భూములలో విత్తనగుళికలు తయారుచేసి సాలు పద్ధతిలో వేసుకోవాలని ఈ విధంగా వేసుకొంటే వర్షాలు తక్కువ గా నమోదు అయిన కూడా భూమి లో పంటలు ఉంటాయని విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వతి ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు గంగిరెడ్డి, ఐ సి ఆర్ పి లు వెంకటప్ప రాజేష్ వీరారెడ్డి పాల్గొనడం జరిగింది

# మత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు



**మొగల్తూరు ఏప్రిల్ 18 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామం మోలపర్రు బీచ్ లో వేంచేసి ఉన్న శ్రీ మత్యనారాయణ స్వామి వారి ఆలయము నందు శనివారం ఉదయం సొసైటీ మాజీ అధ్యక్షుడు సీతారామరాజు దంపతులు వారి కుమారుడు కృష్ణమోహన్ కుమార్ స్వామి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. గ్రామం నుండి సుమారుగా 500 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# మహిళా భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి: గన్నవరం సి.ఐ.





**గన్నవరం: జనసముద్రం ప్రతినిధి సురేష్**
స్థానిక గన్నవరం బాయ్స్ హైస్కూల్ మరియు జూనియర్ కళాశాల ప్రాంగణంలో మహిళా భద్రత, రక్షణ చట్టాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం సి.ఐ. మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సవాళ్లు, వేధింపులను అరికట్టడంలో చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా 'దిశ' యాప్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి విద్యార్థిని మొబైల్‌లో ఈ యాప్ ఉండాలని, ఆపద సమయంలో ఇది రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు.

వేధింపులకు గురైనప్పుడు లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ఏమాత్రం భయపడకుండా వెంటనే 100 లేదా 112 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సోషల్ మీడియా వాడకంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని, విద్యార్థులు తమ చుట్టుపక్కలజరుగుతున్నఅసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్న ఆవుటపల్లిలో 'జలధార జల హారతి' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర,విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

# స్వయంగా పలుగు, పారా పట్టి నీటి గుంతలు తవ్విన మంత్రి కొల్లు, ఎమ్మెల్యే యార్లగడ్డ







**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**
గన్నవరం నియోజకవర్గం చిన్న ఆవుటపల్లి గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "జలధార జల హారతి" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు స్వయంగా పలుగు, పారా పట్టి నీటి గుంతలను తవ్వారు.

**ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ,**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళికలో నీటి యాజమాన్యానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. భూగర్భ జల మట్టాన్ని సగటున 6 మీటర్లకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్షపు బొట్టును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాలపై ఎంక్వైరీ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోకి వచ్చే పెట్టుబడుల్లో గణనీయమైన భాగం ఆంధ్రప్రదేశ్‌కు వస్తోందని, దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ,**
గన్నవరం అభివృద్ధినే అజెండాగా ముందుకు వెళు తున్నామని స్పష్టం చేశారు. గతంలో జరిగిన అక్రమ మట్టి తవ్వకాల కారణంగా చెరువుల్లో ప్రమాదాలు చోటుచేసుకుని 36 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా, మైనింగ్ నిధుల ద్వారా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా పేద ప్రజలు తమ పొలాలు, ఇళ్ల స్థలాలు మెరక చేసుకునేందుకు ట్రాక్టర్ల ద్వారా ఉచితంగా మట్టిని తరలించుకునే అవకాశం కల్పిస్తున్నామని

వెల్లడించారు. గన్నవరం ప్రాంతంలో 15 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే సుమారు 9 వేల మందికి ఉద్యోగాలు లభించాయని తెలిపారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలో కేంద్ర నిధులతో సీ-డాక్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జీవో 30 ద్వారా మంగళగిరి తరహాలో గన్నవరంలో 900 మందికి ఇళ్ల పట్టాలు అందజేసి, మరింత మందికి పంపిణీకి సిద్ధం చేస్తున్నామని చెప్పారు. పి నైనవరం గ్రామంలో కృష్ణ యూనివర్సిటీ కోసం భూమి కేటాయించినట్లు, నియోజకవర్గవ్యాప్తంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# హజ్ యాత్రికులకు పచ్చజెండా ఊపి వీడ్కోలు పలికిన మంత్రులు

## ఎన్.ఎం.డి.ఫరూఖ్, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు







**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**
గన్నవరం విమానాశ్రయం నుంచి హజ్ యాత్రకు బయల్దేరుతున్న ముస్లిం మైనార్టీ సోదరులను నాయకులు కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. గన్నవరం ఎస్.ఎం. కన్వెన్షన్ హాల్‌లో శనివారం మైనార్టీ సంక్షేమ శాఖ, హజ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రులు ఎన్.ఎం.డి. ఫరూఖ్, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుంటూరు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ. షరీఫ్, నెల్లూరు మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాత్రికులకు శు భాకాంక్షలు తెలియజేసి, అనంతరం పచ్చ జెండా ఊపి హజ్ యాత్రను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే మక్కా యాత్రను జీవితంలో ఒక్కసారైనా చేయాలనే కోరిక కలిగి ఉంటారని తెలిపారు. అలాంటి హజ్ యాత్రకు రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించడంతో పాటు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు సుమారు 1,987 మంది యాత్రకు బయల్దేరగా, విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి 353 మంది వెళ్ళటం ఆనందకరమన్నారు. మైనార్టీల సంక్షేమం పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, ఇమామ్‌లు మరియు మౌజంలకు ఆర్థిక సహాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. త్వరలోనే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మరిన్ని ఆర్థిక పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతిలో హజ్ భవనం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అన్ని వర్గాలకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, అల్లా కృప రాష్ట్రంపై ఉండాలని ఆకాంక్షించారు.

# బల నిరూపణ కోసమే మహిళా బిల్లుకు మంగళం పాడిన విపక్షాలు

**మైలవరం ఏప్రిల్ 18: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
పార్లమెంట్లో బల నిరూపణ కోసమే విపక్షాలు మహిళా బిల్లుకు మంగళం పాడాయని ఎన్టీఆర్ జిల్లా మైలవరం మాజీ శాసనసభ్యులు జ్యేష్ట రమేష్ బాబు అభిప్రాయపడ్డారు.

ఎంతోకాలంగా మహిళలకు చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 131 రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే ఇండియా కూటమిలోని విపక్ష పార్టీలన్నీ కుట్ర చేసి పార్లమెంటులో బిల్లు ఆమోదించకుండా వీగిపోయేలా ఓట్లు వేశారని మండిపడ్డారు. ఇది ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికారత వైపు భారత్ వేయాల్సిన చారిత్రాత్మక అడుగుకు అడ్డుకట్ట వేశారన్నారు. ఇది కేవలం రాజకీయపరమైన అడ్డంకి మాత్రమే కాదని, సమాన హక్కులు, సముచిత ప్రాతినిధ్యం కోరుకుంటున్న కోట్లాది మహిళలకు చేసిన ద్రోహం అని ఆయన అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల బిల్లులను వ్యతిరేకించిన పార్టీలు దానివల్ల తామేం సాధించామనేది ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల సంఖ్య తగ్గదు అనేది వాస్తవం.



అయినా ఈ అంశంపై అఖిలపక్ష కమిటీ నేతలంతా సమావేశమై చర్చించుకుని ఒక నిర్ణయానికి వస్తే బాగుండేదన్నారు. కేంద్రంపై కోపంతో పునర్విభజన బిల్లుతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా ఆమోదించకుండా విపక్ష పార్టీలు అడ్డుకోవడం అన్యాయం అన్నారు. దీని వల్ల అటు దక్షిణాది రాష్ట్రాలకు గాని ఇటు మహిళలకు కానీ న్యాయం జరగలేదన్నారు. చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్ విషయం, వారి అభివృద్ధి విషయం ఆలోచించకుండా విపక్షాలు కేవలం తమ బల నిరూపణ కోసమే ఈ బిల్లులకు వ్యతిరేకంగా ఓటు వేసి ఘోరమైన తప్పిదం చేశారని ఆయన మండిపడ్డారు. చట్టసభలలో పురుషుల కన్నా మహిళలే అభివృద్ధిపై మాట్లాడుతున్నారని, పురుష ప్రజాప్రతినిధులు చట్టసభలను వ్యక్తిగత దూషణలకు మాత్రమే ఉపయోగిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటూ కోట్లాది రూపాయల దుర్వినియోగానికి కారణమవుతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా చట్టసభలలో సైతం మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని దీనికి అందరూ ఆమోదం తెలపాల్సిన అవసరం ఉందని రమేష్ బాబు అభిప్రాయపడ్డారు. అంతేగాని మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే విషయంలో బలబలాల నిరూపణను పక్కనపెట్టి ఏకగ్రీవంతో ఆమోదించాలని కోరారు. గతంలో అన్న నందమూరి తారక రామారావు అధికారంలో ఉన్నప్పుడు మహిళా సాధికారత దిశగా అడుగులు వేశారని, ఈ నేపథ్యంలోనే మహిళా యూనివర్సిటీలను నెలకొల్పటం, మండల స్థాయిలో రాజకీయాలలో 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కేటాయించడం, ఆస్తిలో సమాన హక్కు ఉండాలని తదితర అవకాశాలను మహిళలకు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా రమేష్ బాబు గుర్తు చేశారు. అన్ని రంగాలలో మహిళలు కూడా పురుషులకు దీటుగా రాణిస్తున్నారని, ఈ నేపథ్యంలో సమర్థులైన మహిళలకు రాజకీయ అవకాశాలకు కల్పించడం తప్పు కాదని పేర్కొన్నారు. ఈ విషయంపై విపక్షాలు పునరాలోచన చేయాలని సూచించారు.

# ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై తీవ్ర నిర్లక్ష్యం

## వైద్యుల నిర్లక్ష్యపు ఆగడాలులి

**జనసముద్రం ఎమ్మిగనూరు న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 18**



ఎమ్మిగనూరు పట్టణంలోని మార్చాలి గంగప్ప ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందాల్సిన వైద్య సేవలు సరిగా అందడం లేదని వైద్య, ఆరోగ్య అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన చికిత్సలు, వైద్య సదుపాయాలు ఆలస్యంగా అందడం వల్ల రోగులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, మరియు అత్యవసర విభాగపు రోగులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల జరిగిన ఒక ఘటన దీనికి నిదర్శనంగా నిలిచింది. ఒక రోగికి ఇవ్వాల్సిన (టి టి) టెటనస్ టాక్సైడ్ టీకా ఇంజెక్షన్ కోసం సుమారు 40 నిమిషాల పాటు నిలబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఈ సమయంలో డాక్టర్ సిబ్బంది అత్యవసర రోగుల పరిస్థితిని పట్టించుకోకపోవడం, చికిత్స పొందుతున్నటువంటి రోగులకు సమయానికి స్పందించకపోవడం గమనార్హం.

ఆసుపత్రిలో రోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, సిబ్బంది తగిన విధంగా సేవలు అందించకపోవడం వల్ల ఇలాంటి సమస్యలు నానాటికి పెరుగుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఇలాంటి నిర్లక్ష్యానికి బలవుతున్నారని ప్రజలు చెబుతున్నారు.

స్థానిక ప్రజలు ఈ పరిస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారు.. ఇప్పటికైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి .. లేకపోతే

ఈ వైద్యుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఇంకా ఎందరి ప్రాణాలు బలవుతాయో అని భయంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు.. ఇకనైనా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులను, సిబ్బంది పనితీరును, మరియు వైద్య సదుపాయాలను మెరుగుపరచాలని, రోగులకు సమయానికి చికిత్స అందేలా పైస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజల ఆరోగ్యానికి ఆధారం కావాలి గానీ, నిరాధారం కాకూడదు..

ఇలాంటి నిర్లక్ష్యం ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.




**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 18 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శనివారం తూర్పుగోదావరి జిల్లా వేమగిరి వాస్తవ్యులు ఎస్. జానకి రామయ్య కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు.

దేవస్థానం ఈవో వి .త్రినాథరావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై ఎస్సై గోపాలకృష్ణ దాడి

**జనసముద్రం న్యూస్ అమడుగురు**




శ్రీ సత్యసాయి జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు నల్లమాడ సర్కల్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ గారి ఆధ్వర్యం లో అమడగూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ ఖ. గోపాల కృష్ణ గారికి రాబడిన సమాచారంతో ఈ రోజు అనగా 17.04.2026 వ తేదీ Gujarat Titans మరియు Kolkatta Knight Riders మధ్య జరుగుతున్న IPL`T20 క్రికెట్ మ్యాచ్ సమయములో అమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామ పరిధిలో క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ U. గోపాల కృష్ణ మరియు వారి సిబ్బంది దాడి చేసి బెట్టింగ్ నిర్వహిస్తున్న మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన కె. మంజునాథ్ మరియు బెట్టింగ్ ఆడుతున్న కమ్మల విశ్వనాథ్, కొమ్ము సంపత్ కుమార్, పొగాకు జిలాన్ బాషా, మరుంపల్లి ఆదినారాయణ, పొగాకు ఫయాజ్ బాషా మరియు కొమ్ము మహేష్ లను అరెస్టు చేసి వారి వద్ద నుండి మొత్తం Rs. 1,05,000/- (అక్షరాల ఒక లక్ష ఐదు వేల రూపాయలు) నగదు మరియు నేరము చేయుటకు ఉపయోగించిన ONE PLUS NORD C2 మొబైల్ ఫోన్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. చట్ట విరుద్ధమైన క్రికెట్ బెట్టింగ్ వంటి జూద కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన

# బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన

## మాచర్ల మండల విద్యాశాఖ అధికారులు





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 18**

గ్రామస్తుల, తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవచ్చని మాచర్ల మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు మరియు అల్లి సురేష్ ప్రభుత్వ యాజమాన్యంలోని అన్నిపాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను కోరారు నేడు మాచర్ల మండలం లోని మండల ప్రాథమిక పాఠశాల విజయపురి సౌత్ క్యాంప్-1 లోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో 2026--2027 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లకు సంబంధించి బడి పిలుస్తుంది కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ యాజమాన్యంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈనెల 23వ తేదీ వరకు బడి పిలుస్తుంది కార్యక్రమంను తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ మరియు గ్రామస్తుల సహకారంతో తమ పాఠశాల క్యాచ్ మెంట్ ఏరియాలో గల పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వము ద్వారా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న ఉచిత సదుపాయాలు అన్నిటిని తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఈ విషయంలో ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బడి పిలుస్తుంది కార్యక్రమంను ఒక పండుగ వాతావరణంల ఉత్సాహంగా చేయాలని కే కోటేశ్వరరావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమం

## నిర్వహించిన టిడిపి శ్రేణులు




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 18**

ప్రజా నేత ,నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాచర్ల ప్రజల గుండెల్లో స్థిర స్థాయికి నిలిచిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాచర్ల పట్టణంలో లెపర్స్ కాలనీ నందు అన్నదానం కార్యక్రమం కేక్ కటింగ్ చర్చిలో ప్రార్థన కార్యక్రమం చేయటం జరిగింది.

ఈ కార్యక్రమం లో మంజుల వెంకటేశ్వర్లు ఎక్స్ కౌన్సిలర్ ఆధ్వర్యంలో మన టిడిపి నాయకులు మాచర్ల. బాబు,గెల్లిపొగు. మరియాదాసు, చింతమళ్ళ.అడవిరామడు భీమవరపు. శ్రీను దొడ్డా. చందు,
నార్ల. రాములు, దేగల. కమలాకర్ పాల్గొనటం జరిగింది.

# నగరాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు

## సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు ఆగ్రహం.

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**




శుక్రవారం 29వ డివిజన్ నేతాజీ రోడ్, మధురానగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో గోగా కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు మాట్లాడుతూ, విజయవాడలోని మూడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను ఎంపీని ప్రజలు ఎంతో నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపిస్తే, నేడు నగర ప్రజల ఆకాంక్షలను వారు తుంగలో తొక్కుతున్నారు అని విమర్శించారు.

ఇప్పుడున్న విజయవాడను 'గ్రేటర్ విజయవాడ'గా మారుస్తామనిపాలకులుదశాబ్దాలుగాప్రకటనలకేపరిమితమయ్యారు.

దీనికి అధికారికంగా చట్టబద్ధత కల్పించడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రేటర్ హోదా లేకపోవడం వల్ల కేంద్రం నుండి వచ్చే భారీ నిధులను నగరం కోల్పోతోందని, తక్షణమే చట్టబద్ధత కల్పించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

అమరావతి అభివృద్ధిని మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. అయితే, రాజధాని ప్రాంతానికి వేల కోట్లు కేటాయిస్తూ, దానికి ప్రధాన కేంద్రమైన విజయవాడను విస్మరించడం ఎంతవరకు సమంజసం? కేంద్రం ఇచ్చే నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించి, విజయవాడకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేలు అసెంబ్లీలో నగర నిధుల కోసం ఎందుకు గొంతు ఎత్తడం లేదని నిలదీశారు.

2024లో బుడమేరు వరదలు నగర ప్రజలను నిలువునాముంచాయి.మళ్లీవర్షాకాలం సమీపిస్తున్నా, ముంపు నివారణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని హెచ్చరించారు.

29వ డివిజన్ కార్యదర్శి యాదల శివ మాట్లాడుతూ, నగరంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు.

విజయవాడ నగరం తన ప్రాశస్త్యాన్ని కోల్పోకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలని, తక్షణమే అభివృద్ధి నిధులు విడుదల చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది.

లేనిపక్షంలో ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడించి, ఉద్యమాన్నిఉధృతంచేస్తామని లంకా గోవిందరాజులు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శులు ఎస్.కె. సుభాని, గోగా నవీన్, కమిటీ సభ్యులు ఎస్.కె. షాదిక్, నివగాని కుమార్, ఒంగోలు రాజు, యారాబటి జగదీష్, పి. శ్రీనివాసరావు, సగ్గుర్తి రామకృష్ణ, మణెమ్మ, భారతి, లక్ష్మి, సుంకర దుర్గ, సింహాచలం మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వాడవాడల జూలకంటి జన్మదిన వేడుకలు..!

## సేవ కార్యక్రమాలతో శుభాకాంక్షలు తెలిపిన కేడర్







**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 18**

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. శుక్రవారం రాత్రి నుంచే నియోజకవర్గ పరిధిలోని అన్నీ మండలాలు, స్థానిక మున్సిపాలిటీ కేంద్రాల్లో భారీ కేక్ లు కట్ చేసి, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు సాగిన వేడుకల్లో కూటమి పార్టీల శ్రేణులు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాయి.

**కారంపూడి మండలంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు..**

మండల పరిధిలో జూలకంటి జన్మదిన వేడుకలను కూటమి పార్టీల శ్రేణులు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలతో బిజీబిజీ గడిపాయి. ముందుగా స్థానిక అంకాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆర్ అండ్ బీ బంగ్లా వద్ద భారీ కేక్ కట్ చేసి, పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం శింగరుట్ల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 1000 మందికి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అలానే రాత్రులు అన్నీ గ్రామాల్లో భారీ కేకులు కట్ చేసి, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

**దుర్గి మండలంలో జన్మదిన వేడుకలు....**

మండల పరిధిలోని అన్నీ గ్రామాల్లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను కూటమి పార్టీల శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఆత్మకూరు శ్రీ కాశీనాయన వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం కస్తూర్బగాంధీ బాలిక పాఠశాల నందు సుమారు 200 మందికి పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అలానే మండల కేంద్రంలోని జేఎంజే ఆర్సీఎం ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

**మాచర్ల మండల పరిధిలో వేడుకలు ..**

మండల పరిధిలోని విజయపురిసౌత్ నందు ఎమ్మెల్యే జూలకంటి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు భారీ కేక్ కట్ చేసి, పేదల పండ్ల పంపిణీ చేశారు.

మాచర్ల పట్టణంలో ..

పట్టణ పరిధిలోని అన్నీ వార్డుల్లో ఎమ్మెల్యే జూలకంటి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముందుకు కూటమి పార్టీల శ్రేణులు స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు బ్రెడ్, పండ్లను పంపిణీ చేశారు. ప్రాంగణంలో భారీ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. 10వ వార్డులోని లెప్రసి కాలనీలోని పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలానే 10వ వార్డులోని గౌడ కాలనీ నందు ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. 9 వ వార్డు నందు భారీ కేక్ కట్ చేసి, స్థానికులకు అన్నదానం చేపట్టారు. సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు అల్పహారం అందించారు. ఈ కార్యక్రమాల్లో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ పేరుతో రాష్ట్రానికి అన్యాయం చేయాలనే కుట్ర

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఘాటు విమర్శలు

**విజయవాడ: జన సముద్రం ప్రతినిధి సురేష్**



సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు జి. సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ డీలిమిటేషన్ పేరుతో దక్షణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలనే కుట్ర జరుగుతోందని తీవ్రంగా విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆడిన రాజకీయ నాటకం లోక్‌సభలో పూర్తిగా బట్టబయలై అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. అబద్ధాలు, కుట్రలు, రహస్య అజెండాలతో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచాలన్న మోదీ సర్కార్ యత్నానికి పార్లమెంట్‌గట్టి సమాధానం చెప్పిందని పేర్కొన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం దేశ సమగ్రతకు, రాష్ట్రాల సమానత్వానికి విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు జనాభా ప్రమాణాల పేరుతో పార్లమెంట్ ప్రతినిధిత్వాన్ని తగ్గించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రాష్ట్రానికి రావాల్సిన రాజకీయ హక్కులను కోల్పోయేలా చేసే ఈ చర్యకు మద్దతు తెలుపుతున్న ఎన్డీఏ కూటమి, వైఎస్సార్సీపీ నాయకత్వం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేస్తున్నాయని ఆయన ఘాటుగా విమర్శించారు. ఇది కేవలం రాజకీయ వైఫల్యం కాదని, రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టే ప్రమాదకర నిర్ణయమని స్పష్టం చేశారు.

బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కనిపించే బాడుగ కన్నీళ్లు కర్చే "రుదాయలి" సంప్రదాయం మాదిరిగా, ప్రజల బాధలను నాటకంగా మార్చి రాజకీయ లాభాల కోసం నకిలీ కన్నీళ్లు కారుస్తున్న పాలక వర్గాల ద్వంద్వ వైఖరిని ఆయన ఎండగట్టారు. ప్రజల సమస్యలకు నిజమైన పరిష్కారాలు ఇవ్వకుండా భావోద్వేగాలతో మోసం చేయడం దురదృష్టకరమని విమర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియలోరాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలనీ,ప్రజల హక్కులు, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం పోరాటంలో ముందుంటునదని గుజ్జుల ఈశ్వరయ్య స్పష్టం చేశారు.

ఈ సంధ్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యుగంధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు అధిక చార్జీలు వసూలు చేయడం, అవసరం లేని పరీక్షలు చేయించడం, రోగులను దోపిడీ చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆరోపించారు. కొంతమంది వైద్యులు, ఆసుపత్రుల అక్రమ చర్యల వల్ల ప్రజలు ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నకిలీ వైద్యులు, అనధికారిక క్లినిక్‌లు ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితిని తక్షణం అరికట్టకపోతే ప్రజల్లో ఆగ్రహం మరింత పెరుగుతుందని హెచ్చరిస్తూ, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 30 తేదిన డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయాలు, జిల్లా వైద్యాధికారుల కార్యాలయాల ముందు భారీ ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలి,నకిలీ వైద్య సేవలను పూర్తిగా నిర్మూలించాలి,ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేసి ఉచిత, నాణ్యమైన సేవలు అందించాలి, ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్.సుభహని ఆఫీస్ బేరర్స్ కొంగర శ్రీనివాసులు,వై.బాబీ, కొన్న శ్రీనివాస్ లంకా గోవిందరాజులు పోతుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భూ దాన ఉద్యమం

జనసముద్రం న్యూస్,విజయవాడ,(విశాఖ బ్యూరో),

1951వ దశకంలో ఉవ్వెత్తున ఎగిసిపడిన ప్రజా ఉద్యమ కెరటం "భూదాన్ యజ్ఞం". స్వాతంత్ర్యం అనంతరం ప్రజలలో దేశ భక్తిని, సమానత్వాన్ని చాటి చెప్పడానికి బాగా సహకరించిన సానుకూల సందర్భం. ఇదే స్ఫూర్తితో భారత దేశ వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు దాతృత్వంతో "భూదాన్ యజ్ఞానికి" దానం చేసిన "భూదాన్ భూములు" ఇప్పుడు దానవుల చేతుల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాయి. భూమి లేని నిరుపేద ప్రజలను భూమి యజమానులుగా చేయాలన్న ఆచార్య వినోబా భావే దృఢ సంకల్పం మన రెండు తెలుగు రాష్ట్రాలలో ఘోర పరాభవానికి గురవుతున్నది. కంచె చేను మేసింది అన్న చందంగా భూదాన్ భూములను సంరక్షించాల్సిన ప్రభుత్వాలు భూదాన్ భూములను ప్రభుత్వ భూములుగా మార్చివేసి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నాయి.

75వ "భూదాన్ డే" వేడుకలు ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ మండల్ ఆధ్వర్యంలో విజయవాడలోని ప్రధాన కార్యాలయములో ఘనముగా నిర్వహించారు.

ఈ కార్యక్రమములో ఏపీ అధ్యక్షులు ఎన్. రాంబాబు నాయుడు, ఉపాధ్యక్షులు వి. లతా, మహిళా విభాగం కన్వీనర్ దత్త మణి, స్టేట్ సెక్రెటరీస్ ప్రదీప్ దాస్, రాజేంద్ర ప్రసాద్, యూత్ వింగ్ కన్వీనర్ అబ్దుల్ అమీర్ ఖాన్, ఈస్ట్ గోదావరి ప్రెసిడెంట్ పి. వీరబాబు, సర్వోదయ సభ్యులు కోటిబాబు, కిశోరె రాజు, కె. శేషు, ప్రసాద్ రాజు, జ్యోతిర్మయి, సీత మహాలక్ష్మి, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఏపీ




అధ్యక్షులు రాంబాబు నాయుడు ప్రజలందరూ మహాత్మా గాంధీ, ఆచార్య వినోబా భావే, జయప్రకాశ్ నారాయణ్ ఆశయాలను కొనసాగించాలని, ప్రభుత్వం కూడా సహకరించాలని కోరారు.

స్వాతంత్ర్యం సిద్ధించుకున్న భారతావనిలో ప్రజా జీవనంలో ఆర్థిక తారతమ్యాలు తొలగిపోవాలంటే భూమి లేని బడుగు బలహీన వర్గాల సామాన్య ప్రజలు భూమి యజమానులుగా మారాలన్న ఏకైక లక్ష్యంతో ఆచార్య వినోబా భావే తలపెట్టిన "భూదాన్ యజ్ఞం" దేశంలోని మూడవ వంతు భూభాగాన్ని కదిలించింది. ఆయన తన పాద యాత్ర ద్వారా వేలాది కిలోమీటర్లు ప్రయాణించి, వందలాది ప్రాంతాలను సందర్శించి, లక్షలాది మంది రైతులను కదిలించి, సుమారు 50 లక్షల ఎకరాల భూములను తన భిక్షాటన ద్వారా సేకరించారు. 1951వ దశకంలో ప్రారంభమై, కొన్ని సంవత్సరాల కాలంపాటు కొనసాగిన "భూదాన్ యజ్ఞం" సామాన్య ప్రజా చైతన్యానికి నూతన శ్రీకారం చుట్టింది.

అయితే ఆచార్య వినోబా గారి కాలంలో పంచబడిన భూదాన్ భూములను కూడా ఇప్పటికీ ప్రభుత్వాలు క్రమబద్ధీకరించకపోవడంతోనూ, భూదాన్ భూములపైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతోనూ, స్వయంగా ప్రభుత్వాలే భూదాన్ భూములను స్వాహా చేస్తుండడంతోనూ దీనిని ఆసరాగా చేసుకొని భూబకాసురుల, రియల్ మాయగాళ్లు రెచ్చిపోతున్నారు. "భూదాన్" లక్ష్యాన్ని, చట్టం యొక్క నిబంధనలను తొక్కుకుంటూ వెళ్లి భూదాన్ భూములను కబ్జా చేస్తున్నారు. వాళ్లకు మేమైనా తక్కువా అంటూ చట్టాలను సంరక్షించాల్సిన ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు కూడా భూదాన్ భూములను దొడ్డి దారుల్లో దక్కించుకునేందుకు తెగబడుతున్నారు. తాజాగా తెలంగాణా రాష్ట్రంలో అత్యంత విలువైన భూదాన్ భూములను దొడ్డి దారిలో పలువురు ఉన్నత అధికారులు రిజిస్ట్రేషన్స్ చేయించుకున్న వైనం తెలంగాణ హైకోర్ట్ జోక్యంతో వెలుగులోకి వచ్చింది. ఇంకా వెలుగులోనికి రాకుండా రాజకీయ నాయకుల కబంధ హస్తాల్లోనూ, కబ్జాదారుల కోరల్లోనూ చిక్కుకుపోయిన అనేక సంఘటనలున్నాయి. ఇలా అన్ని విధాలుగా భూదాన్ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయి. భూదాన్ భూముల సంరక్షణకు నడుము కట్టవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

## మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18



రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలా నాలుగవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మూడు రోడ్ల కూడలి వద్ద లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్ నేతృత్వంలో ప్రతిజ్ఞా కార్యక్రమం చేపట్టారు.

ఘనంగా ప్రతిజ్ఞా కార్యక్రమం

ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్, అధికారులు మరియు విద్యార్థులు కలిసి "పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని, ప్లాస్టిక్ రహిత మండలంగా లక్కిరెడ్డిపల్లిని తీర్చిదిద్దుతామని" గట్టిగా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు చేతులు చాచి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛతపై తమ నిబద్ధతను చాటారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. చెత్తను రోడ్లపై వేయకుండా, కేవలం చెత్త సేకరణ వాహనాలకే అందించాలని సూచించారు. గ్రామ స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం కూడలి ప్రాంతంలో పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ,మండల తెలుగు యువత అధ్యక్షుడు పక్కీరయ్య వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులను, ఉపాధ్యాయులను చైర్మన్ను అభినందించారు.

# ద్వారకాతిరుమల ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వేండ్ర త్రినాథరావు.




జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 18
ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా వేండ్ర త్రినాథరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు తూర్పు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకగా అనంతరం స్వామివారి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాన్ని సమర్పించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం త్రినాథరావు మాట్లాడుతూ ... క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, వసతి, లడ్డూ ప్రసాదం విషయంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని .దేవస్థాన పాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తామని, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోదేవస్థాన సహాయకార్యనిర్వహణాధికారులు, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం పట్ల ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆగ్రహం

గన్నవరం నియోజకవర్గ జన సముద్రం ప్రతినిధి సురేష్

నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లలో సచివాలయాల పనితీరు, సిబ్బంది గైర్హాజరు, ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యంపై ప్రజల నుండి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శనివారం రామవరప్పాడు-1, 2, 3, ప్రసాదంపాడు-2 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు మూడు గంటల పాటు సాగిన ఈ తనిఖీలలో సచివాలయ వ్యవస్థలోని లోపాలను ఆయన గుర్తించారు. తనిఖీ సమయంలో పలువురు సిబ్బంది విధులకు గైర్హాజరు కావడాన్ని ఎమ్మెల్యే గమనించారు. సెలవులో ఉన్నవారు మాన్యువల్ రిజిస్టర్ నమోదు చేసినప్పటికీ, ఆన్లైన్ సిస్టమ్ లో ఎందుకు నమోదు చేయలేదని అధికారులను నిలదీశారు. ముఖ్యంగా విజిటర్స్ రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని సచివాలయాల్లో విజిటర్స్ రిజిస్టర్ అసలు లేకపోవడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. కేవలం 2,300 ఓట్లు ఉన్న గూడవల్లి వంటి చిన్న గ్రామాల్లో 10 మంది సచివాలయ సిబ్బంది ఉండగా, దాదాపు 23,000 ఓట్లు, 50,000 జనాభా ఉన్న రామవరప్పాడు వంటి పెద్ద గ్రామాలకు కేవలం 2530 మంది సిబ్బంది మాత్రమే ఉండటాన్ని ఎమ్మెల్యే తప్పుబట్టారు. జనాభా ప్రాతిపదికన సిబ్బందిని హేతుబద్ధీకరించేలా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. 50,000 జనాభా ఉన్న ఈ ప్రాంతంలో ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా లేదని, వెలగలేరు వంటి చిన్న





పల్లెటూర్లలో పీహెచ్‌సీ ఉండగా, ఇంత పెద్ద జనాభా ఉన్న రామవరప్పాడు ప్రాంతంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. ఇక్కడ వెంటనే పీహెచ్‌సీ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. రామవరప్పాడు-2 సచివాలయం నిర్వహిస్తున్న అద్దె భవనం అస్తవ్యస్తంగా ఉందని, పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారిందని ఎమ్మెల్యే మండిపడ్డారు. నెలకు రూ. 15,000 అద్దె చెల్లిస్తున్నప్పటికీ, ప్రజలు కూర్చోవడానికి కూడా స్థలం లేకపోవడంపై విస్మయం వ్యక్తం చేశారు. ఆగిపోయిన సచివాలయ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే కొత్త భవనాల్లోకి మారుస్తామని చెప్పారు. మార్చి నెలలో రామవరప్పాడు సచివాలయం-2లో కేవలం 38 మందికి, మరో రెండు సచివాలయాల్లో 28, 35 మందికి మాత్రమే సేవలు అందించడంపై ఎమ్మెల్యే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వేల సంఖ్యలో జనాభా ఉన్న చోట ఇంత తక్కువ మందికి సేవలు అందడం అంటే సిబ్బంది ప్రజలకు అందుబాటులో లేరని అర్థమవుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రతి సచివాలయానికి ఒక ఇంజనీర్‌ను కేటాయించడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. గతంలో మండలానికి ఒక ఇంజనీర్ ఉన్నప్పుడే పనులు మెరుగ్గా సాగేవని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ఆస్తిలా ఉండాలి తప్ప, కేవలం సమస్యలకు సాక్షులుగా మిగిలిపోకూడదని అన్నారు. నిబంధనల ప్రకారం రిజిస్టర్లు నిర్వహించని వారికి మెమోలు జారీ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వచ్చే వారం విజయవాడ రూరల్ మండలంలోని 9 గ్రామాల్లోని మొత్తం 21 సచివాలయాల సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. విజిటర్స్ రిజిస్టర్, సర్వీస్ రిజిస్టర్లను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాల కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిష్కరించాలని సూచిస్తూ, నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.

# కోటిరెడ్డి రెండు సీసీ కెమెరాలు వితరణ

రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 18

రామాపురం: మండలంలోని కుమ్మరపల్లిపంచాయతీ సూరక వాండ్ల పల్లెకు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ గ్రామ టిడిపి నాయకులు నందలూరు కోటిరెడ్డి స్థానిక రామాపురం పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సై శివకుమార్ కు రెండు సీసీ కెమెరా అందజేశారు. సందర్భంగా ఎస్ఐ శివకుమార్ నందలూరు కోటిరెడ్డి ని అభినందించారు. మండలంలోని గ్రామాల వద్ద సీ సీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులు కోటిరెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ముందుకు రావాలని అన్నారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక సంఘటనలు. ప్రమాదాలు జరిగిన కేసు విచారణలో పోలీసులకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. కోటిరెడ్డి అందజేసిన రెండు కెమెరాలును వారి ఊరి వద్దనే ఏర్పాటు చేస్తామని ఎస్ఐ అన్నారు. ఈసీసీ కెమెరాలను రాయచోటి- వేంపల్లి ప్రధాన రహదారిలోని సురక వాండ్లపల్లి బస్సు స్టేజి వద్ద మరొకటి సురకవాండ్ల పల్లెలోఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు ప్రదీప్ కుమార్ రెడ్డి. రామాంజులరెడ్డి. కానిస్టేబుల్ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



**రామపురం పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాలును ఎస్ఐకు వితరణ చేస్తున్న నందలూరుకోటిరెడ్డి.**

# పేరూరులో జలధార, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

- **ప్రాజెక్ట్ పై భారీ వాహనాలు వెళ్తే సీజ్ తప్పదు**
**ప్రాజెక్టు భద్రత, రైతుల శ్రేయస్సే నాకు ముఖ్యం**
- **అపరిశుభ్రత, నిర్వహణలేమిలో మార్పు రావాలి**
**చిన్నచెరువుల్లో పనులకు నిధులు తెస్తామన్న**
- **ఎమ్మెల్యే పరిటాల సునీతా**



జనసముద్రం పేరూరు ఏప్రిల్ 18

పేరూరు ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్తే సీజ్ చేయాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండలం పేరూరులో ఆమె శనివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అధికారులు, నాయకులు స్వాగతం పలికారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. ర్యాలీ నిర్వహించారు. పేరూరు బస్టాండ్ కూడలిలో పంచాయతీ పారిశుద్ధ కార్మికులతో కలిసి రోడ్లను ఊడ్చారు. అనంతరం మానవహారంగా ఏర్పడి మన గ్రామం మన వీధిని శుభ్రంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని దుకాణదారులు, రైతులు, గ్రామస్థులు పంచాయతీ సిబ్బందికి సహకరించి చెత్తను నిర్దేశిత ప్రదేశాలలో మాత్రమే వేయాలని.. ఆ చెత్తను పంచాయతీ వారు తరలిస్తారని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి చెత్తబండికి ఇచ్చి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేరూరు పంచాయతీ కేంద్రం ఒక పట్టణం తరహాలో అభివృద్ధి చెందడం సంతోషకరమని.. అయితే ఇక్కడ పరిసరాలను పరిశుభ్రంగాఉంచడంలోనిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. దుకాణాలు, కూరగాయల వ్యాపారులు ఇళ్ల ముందు చెత్తను వేయడం సరికాదన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ఎంత శుభ్రం చేసినా.. మనం సహకరించకపోతే పరిశుభ్రత అన్నది సాధ్యం కాదన్నారు. తాను గ్రామానికి వచ్చినప్పుడు పూలు చల్లుతూ, టపాసులు పేల్చుతూ పర్యావరణానికి హాని కల్గిస్తూ.. చెత్త పడేలా చేశారన్నారు. దీని వలన ప్రజలకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. ఎవరైనా ఒకరు పూలహారం, శాలువ తీసుకొస్తే సరిపోతుందని.. మిగిలిన డబ్బుతో ఎవరికైనా సాయం చేయవచ్చన్నారు. భవిష్యత్ లో ఇలాంటివి లేకుండా చేయాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా చంద్రబాబునాయుడు గ్రామాలు, పట్టణాలు పర్యటిస్తూ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండేలా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారన్నారు. అంత పెద్ద వ్యక్తి వచ్చి చెప్పినా కూడా మార్పు రాకపోవడం సరైంది కాదని.. ప్రజలంతా పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. అలాగే పేరూరులో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని.. వీటిలో మార్పు రావాలని.. ఎవరైనా ఇలాంటి వాటిపై సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే స్థానికంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల్లోనే మన పిల్లల్ని చదివించేలా నాయకులు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

**జలధార కార్యక్రమం ద్వారా నీటి వనరులను పరిరక్షించుకుందాం**

జలధార కార్యక్రమం ద్వారా మన ప్రాంతంలోని ప్రాజెక్టులు, చెరువులను బాగు చేసుకోవడంతో పాటు నీటి వనరులను పరిరక్షించుకుందామని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. పేరూరు ప్రాజెక్టు, పెద్ద చెరువు, చిన్నచెరువులను ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో పాటు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయకట్టు క్రింద సాగు కోసం సౌకర్యాల కల్పనలో భాగంగా చిన్న చెరువు దగ్గర గేట్లను, జంగల్ క్లియరెన్స్ ను పరిశీలించారు. డ్యామ్ కట్ట పైన గ్రావెల్ రోడ్డు, కుడి మరియు ఎడమ తూముల రిపేరు, కంపచెట్లు తొలగింపు, పూడికతీత, రాతి పిచింగ్.. పేరూరు పెద్ద చెరువు, చిన్న చెరువుల తూము రిపేరి, కట్టలకు ఇరువైపులా కంప చెట్లు తొలగించుట, పూడిక తీత, పంట కాలువ పూడికతీత, ఫీడర్ ఛానల్ కంపచెట్ల తొలగించుట, పూడికతీత వంటి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే ఈ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్, కమిషనర్ సూచనలు చేశారన్నారు. ఇప్పటి వరకు మండల పరిధిలో దాదాపు 20పనుల వరకు ఉన్నాయని.. వీటిని జిల్లా కలెక్టర్ ఆమోదిస్తే పనులు ప్రారంభించవచ్చన్నారు. వీటికి నిధులు వచ్చేలా చూస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. అదే సమయంలో ప్రాజెక్టుపై భారీ వాహనాలు వెళ్లడం వలన ఇబ్బంది వచ్చే పరిస్థితి ఉందని.. తమకు రైతులు, ప్రాజెక్టు శ్రేయస్సే ముఖ్యమని.. ఇక పై అలాంటివి ఇక్కడ వాహనాలు వెళ్తే సీజ్ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిభ చూపిన ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థులు




జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 18;

ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన సైనిక్, నవోదయ పోటీ పరీక్షలలో స్థానిక ఓక్ బ్రిడ్జి స్కూల్ కి చెందిన విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచి విజయం సాధించడం జరిగిందని పాఠశాల ఛైర్మన్ కొమ్మారెడ్డి చలమారెడ్డి తెలిపారు. నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో గాజుల మెల్కి అభిషిత్(133వ ర్యాంక్) గాజుల మిల్కీ ఆశిష్ (201వ ర్యాంకు) సాధించడం జరిగిందని, అదేవిధంగా సైనిక స్కూల్ నందు గాజుల మిల్కీ అభిషిత్ విజయంసాధించడంజరిగిందని ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులను అభినందించి వారిచే కేక్ కట్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి మొదటగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు విద్యార్థులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ షేక్ ధర్యావళి మాట్లాడుతూ.. పాఠశాల స్థాపించిన మూడు సంవత్సరాల లో అత్యుత్తమ ఫలితాలను సాధించడంతోపాటు విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ ,అనేక పోటీ పరీక్షలలో ర్యాంకులను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఓక్ బ్రిడ్జి స్కూల్ అని గర్వంగా తెలియజేశారు. విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించినపాఠశాలయాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ రాజేశ్వరి ,కృష్ణారావు, కాత్యాయని, శ్రీనివాసరావు, రాణి ,సుభాని ,తస్మిన్, వాసు బాబు, అనుపమ, షకీలా, లక్ష్మి ,ప్రసన్నకుమారి, శిరీష ,శ్వేత, రమ్య, చంద్రిక, శిరీష ఆదిలక్ష్మి, నగీన ,జానీ బేగం, శ్యామల పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## కారంపూడి లో ఘనంగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన వేడుకలు

**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 18;**
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుట్టినరోజు వేడుకలు శనివారం కారంపూడి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డిసి 4 ఛైర్మన్ పంగులూరి అంజయ్య టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన భారీ కేకు ను కట్ చేసి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
అభివృద్ధి ప్రదాత,నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందంజలో నడిపిస్తున్న జననాయకుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని డ్వాక్రా యానిమేటర్లకుచీరల పంపిణీ చేశారు. పుట్టినరోజుని పురస్కరించుకొని కారంపూడి లోని వీర్ల అంకాలమ్మ దేవస్థానంలో, పేట సన్నెగండ్లలోని సింగరెట్ల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గి మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మునుగోటి సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, యం.పీ.పీ బోల్నేడి శ్రీనివాసరావు, కారంపూడి మండల అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు తండ మస్తాన్ జానీ, కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ, చిరుమామిళ్ల శ్రీను, కోదాటి ప్రభాకర్, ఎస్విఆర్ కృష్ణ, షేక్ నన్నేసా, దుర్గి మార్కెట్ యార్డ్ మెంబర్ కర్నాటి మహేష్, బాలు నాయక్ తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున





పాల్గొన్నారు.

## జిల్లా కారాగారాన్ని సందర్శించిన విజయనగర న్యాయ కళాశాల విద్యార్థులు

## శిక్ష మాత్రమే కాదుడ ఖైదీల పునరావాసానికి కేంద్రమే జైలు సూపరింటెండెంట్

**జనసముద్రం అనంతపురం, ఏప్రిల్ 18:**
విజయనగర లా కళాశాలకు చెందిన న్యాయ విద్యార్థులు అనంతపురం జిల్లా కారాగారాన్ని సందర్శించారు. న్యాయ విద్యలో భాగంగా నిర్వహించిన ఈ అధ్యయన పర్యటన విద్యార్థులకు ప్రాక్టికల్ న్యాయ అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.
ఈ సందర్భంగా విద్యార్థులు జైలు పరిపాలన వ్యవస్థ, ఖైదీల హక్కులు, శిక్ష అమలు విధానం, భద్రతా చర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. జైలు అధికారులతో సమావేశమై ఖైదీల జీవన విధానం, వారి దినచర్య, ఆరోగ్య సదుపాయాలు, ఆహార పంపిణీ విధానం, మరియు పునరావాసకార్యక్రమాలపైవివరాలుతెలుసుకున్నారు.
**జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,**
"జైలు అనేది కేవలం శిక్ష అమలు చేసే స్థలం మాత్రమే కాదు, ఖైదీలను సమాజంలో తిరిగి మంచి పౌరులుగా తీర్చిదిద్దే పునరావాస కేంద్రంగా కూడా పనిచేస్తుంది" అని తెలిపారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి విద్య, నైపుణ్యాభివృద్ధి, కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం ఈ దిశగాప్రత్యేకచర్యలుతీసుకుంటోందని వివరించారు.
విద్యార్థులు జైలు లోపలి విభాగాలను సందర్శించి ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, భద్రతా ప్రమాణాలు, మరియు పునరావాస విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఖైదీలకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, వృత్తి అభివృద్ధి అవకాశాలు, మరియు సమాజంలో తిరిగి స్థిరపడేందుకు తీసుకుంటున్న చర్యలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.
**కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎం. మహేష్ మాట్లాడుతూ,**
"ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థులకు పుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా, న్యాయ వ్యవస్థలోని ప్రాక్టికల్ అంశాలను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయి" అని తెలిపారు. అధ్యాపకులు కూడా విద్యార్థులకు ఈ సందర్శన ద్వారా న్యాయ వ్యవస్థపై లోతైన అవగాహన కలుగుతుందని అభిప్రాయపడ్డారు.
ఓపెన్ జైలు ఖైదీలకు శిక్ష మాత్రమే కాకుండా మానసిక ప్రశాంతత, నమ్మకం, మార్పుకు అవకాశం ఇస్తుంది
**ప్రొఫెసర్ ఆర్ కల్పన**
ఖైదీలను సంస్కరించటం పునరావాసం కల్పించడం మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా సమాజంలోకి తిరిగి నేర్పడం అనేవి జైళ్ల శాఖ యొక్క లక్ష్యాలని ఈ లక్ష్యాలను సాధించడానికి జీర్ణ శాఖ విద్య నైతిక మరియు మత ప్రబోధాలు వృత్తి శిక్షణలు సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు మరియు ఆటలు వంటి సాధనాలను ఉపయోగిస్తుందని అలాగే ఖైదు సమయంలో వివిధ వృత్తులతో నైపుణ్య శిక్షణను కూడా అందిస్తోంది గ్రామీణ మరియు వ్యవసాయ నేపథ్యం ఉన్న ఖైదీల కోసం ఖైదీల



వ్యవసాయ కాలనీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించారని ఖైదీల వ్యవసాయ కాలనీ అనేది అటువంటి వ్యవస్థలలో ఒకటి ఇది ఖైదీలను స్వేచ్ఛతో మరియు తక్కువ ఉత్తడితో సంస్కరిస్తుందని తద్వారా వారు సంస్కరించబడి సమాజంలో తిరిగి కలిసిపోగలరని తెలిపారు
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం మహేష్ ప్రొఫెసర్ ఆర్ కల్పన జైలు అధికారులు జైలు అధికారులు మరియు న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజుపాలెం మండల పరిధిలో విచ్చలవిడిగా వెంచర్లు!!

- **చోద్యం చూస్తున్న పలు శాఖల అధికారులు!! లోగుట్టు పెరమాల ఎరుక ""**
- **ఆ స్వామివారి దయతో సర్వమంగళమేళం!!!**
- **మాట్లాడితే పక్క నియోజకవర్గ ఎమ్మెల్యేల పేర్లు!!**
- **లాభాలు రాగానే అప్రూవల్ కి వెళ్లడం!!**

**(రాజుపాలెం )(జలసముద్రం) (నాయక్ )**
రాజుపాలెం మండల పరిధిలోని అనుపాలెం, చౌటపాపయిపాలెం, రెడ్డిగూడెం, రాజుపాలెం గ్రామాలలో పంచాయతీ అప్రూవల్ లేకుండా అడ్డగోలుగా వెంచర్లు వేసి నిర్వాహకులు కోట్ల రూపాయలు గడిస్తున్నారు.
ఎక్కడ రోడ్డు పక్కనే రెండు ఎకరాల నుండి మూడు ఎకరాల బిట్టు కనిపించిందో వెంటనే వాలిపోవడం ప్లాట్లు వేయటం ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్డగోలుగా అమ్మి వేయటం ఆరు నెలలు టైం అని చెప్పటం కోట్ల రూపాయలు గడించడం.
ఒక పెద్ద మాఫియా నెట్వర్క్ రాజుపాలెం మండలంలో నడుస్తుందా అనిపించే విధంగా భారీ



ఎత్తున ప్లాట్ల వ్యాపారం జరుగుతుంది.
సార్ దీనికి ఏమన్నా పర్మిషన్లు ఉన్నాయని అడిగాం అనుకో నీకు ఆ ఎమ్మెల్యే తెలుసా నీకు వాళ్ళ పిఏ తెలుసా మాకు తెలుసు నీ ఇష్టం జాగ్రత్త సుమీ బెదిరించడం.
వెంచర్ వేసిన వెంటనే ఒక పక్క పిడుగురాళ్ల నుండి మరొక రాజుపాలెం నుండి పుష్పలో డైలాగు లాగా తగ్గేదే లేదు అనే విధంగా రాత్రికి రాత్రే భారీ ఎత్తున లారీలతో మట్టితోలకాలు తోలేస్తారు.
తెల్లారేసరికి రాళ్లు వేసి ప్లాట్లమ్మేస్తారు. ఇక్కడ ఇంకొక విషయం అండీ ఏ ఒక్క అధికారి కూడా అసలు మీకు పర్మిషన్ ఉందా ఎక్కడినుండి మట్టితోలుతున్నారు.
అసలు ఏ మండలం నుండి మట్టి తోలుతున్నారు ఎలాంటి పర్మిషన్ ఉంది ఎక్కడికి తోలుతున్నారు అనే అడిగే ఒక్క అధికారి కూడా లేదు.
స్వామివారి దయ ఉంటే అంతా అదే జరిగిపోతుంది. ఏది ఏమైనా రాజుపాలెం మండలంలో వ్యవసాయ భూమిని వ్యవసాయ యెత్రా భూమిగా మార్చటం అమ్ముకోవడం కోట్ల రూపాయలు గడించడం ఒక లాభ సాటి వ్యాపారం గా మారిపోయింది.
ఇక ప్లాట్లు మొత్తం అమ్మేక రోడ్లు వెయ్యడం కరెంటు బిగించడం మంచినీళ్ళ కోసం బోర్లు వేపించడం చేస్తారు. మరి ఇంత జరుగుతున్నా కూడా సామాన్యుడు ఈ విషయాన్ని ఎందుకు గమనించటం లేదో అర్థం కావడం లేదు.
ఇప్పటికైనా ప్రజలారా గమనించండి ప్లాట్లు వేయటం గొప్పతనం కాదు అన్ని అర్హతలు ఉండి అన్ని పర్మిషన్లు ఉన్న ప్లాట్లు మాత్రమే కొనుక్కోండి లేనిపోని చిక్కుల్లో ఇరుక్కోవద్దు తస్మాస్ జాగ్రత్త.

## బడి పిలుస్తుంది ర్యాలీ కార్యక్రమం



**మొగల్తూరు ఏప్రిల్ 18**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నెంబర్ 2 లో శనివారం బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు, గ్రామంలో ని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో చిన్నారులు విద్య ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిరంతరం పాఠశాలలకు హాజరై మంచి భవిష్యత్తును నిర్ణయించుకోవాలని సూచించారు తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని తెలిపారు,
ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ వర్ధమాన రవిశంకర్ సర్కార్ ఎంఈఓ 2 సామ్యూల్ జాన్, సిఆర్ఎంటి ఆనంద్, ప్రధానోపాధ్యాయిని నాన్సీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఝాన్సీ విజయ శ్రీ జానీ విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**కుక్కునూరు ఏప్రిల్ 18 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**
కుక్కునూరు పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగినది ఈ యొక్క కార్యక్రమం ముఖ్యంగా ప్రజలు పరిసరాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం గురించి మరియు పచ్చదనం మరియు నీటి యొక్క స్టోరేజీ గురించి ఇంకుడు గుంటల గురించి వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కుక్కునూరు మండల తాసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరావు సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, జనసేన మండల అధ్యక్షులు ములిసేట్టి యుగంధర్, భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ ఏలూరు జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, నరేంద్ర రాజు, మడకం నాగేశ్వరావు, నరసింహా రావు, ఆర్డబ్ల్యుసి ఏఈ వీరాస్వామి గారు సెక్రటరీ ధర్మ గారు మరియు వివిధ శాఖల అధికారులు ప్రజలు పాల్గొనడం జరిగినది

## ఏడీసీసీబీ ఉద్యోగుల ఆనందోత్సాహం

## ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి కృతజ్ఞతలు

**జనసముద్రం అనంతపురం అర్బన్ ఏప్రిల్ 18**
అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఏడీసీసీబీ) ఉద్యోగుల చిరకాల స్వప్నమైన వేతన సవరణను సాకారం చేస్తూ, చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి పై సిబ్బంది ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఏడీసీసీబీ ఉద్యోగులకు సంబంధించి గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణను మంజూరు చేయడంలో చైర్మన్ కేశవరెడ్డి కీలక పాత్ర పోషించారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఈ చారిత్రాత్మక ఒప్పందాన్ని అమలు చేయడంలో ఆయన చూపిన చొరవను అధికారులు, సిబ్బంది కొనియాడుతున్నారు.




ఈ సందర్భంగా ఏడీసీసీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ చైర్మన్ కేశవరెడ్డి కేవలం బ్యాంకు అభివృద్ధిపైనే కాకుండా, బ్యాంకుకు వెన్నెముకగా నిలిచే ఉద్యోగుల సమస్యలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపారన్నారు. ఈ వేతన సవరణ ద్వారా సిబ్బంది కుటుంబాల్లో వెలుగులు నిండాయని, అయితే వారికి మేము ఎల్లప్పుడూ కృతజ్ఞులమై ఉంటాము" అని పేర్కొన్నారు.కేశవరెడ్డి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అటు రైతులకు రుణాలు అందించడంలోనూ, ఇటు బ్యాంకును లాభాల బాటలో నడిపించడంలోనూ తనదైన ముద్ర వేశారన్నారు. ఇప్పుడు ఉద్యోగుల పక్షపాతిగా నిలిచి, ఈ చారిత్రాత్మక వేతన ఒప్పందానికి మద్దతు తెలపడం ద్వారా అందరి మన్ననలు పొందుతున్నారన్నారు.
ఈ నిర్ణయంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడీసీసీబీ బ్రాంచ్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో బ్యాంకు అభివృద్ధికి మరింత అంకితభావంతో పనిచేస్తామని ప్రతినబూనారు.

## హజ్ యాత్రికుల రాకతో విమానశ్రయ మార్గంలో పారిశుధ్య పనులు

- **యుద్ధప్రాతిపదికన జాతీయ రహదారి క్లీనింగ్**
- **దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కేసరపల్లి ఈఓ ప్రసాద్**

**గన్నవరం, జనసముద్రం ప్రతినిధి సురేష్**
రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి హజ్ యాత్రికులు గన్నవరం అంతర్జాతీయ విమానశ్రయానికి భారీగా తరలివస్తున్న నేపథ్యంలో, విమానశ్రయ సమీప ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కేసరపల్లి పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిపై ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను శనివారం నిర్వహించారు.కేసరపల్లి పంచాయతీ కార్యనిర్వహణాధికారి (ఈఓ) ప్రసాద్ పర్యవేక్షణలో జాతీయ రహదారికి ఇరువైపులా, అలాగే డివైడర్ల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలను పొక్లెయిన్ యంత్రాల ద్వారా తొలగించారు. యాత్రికులకు మరియు వాహనదారులకు రహదారి స్పష్టంగా కనిపించేలా, ఎక్కడా అపరిశుభ్రత లేకుండా సిబ్బందికి ఈఓ



దిశానిర్దేశం చేశారు.డివైడర్ల వద్ద పేరుకుపోయిన మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు క్లీన్ చేయిస్తున్నారు. విమానశ్రయానికి వచ్చే అతిథులకు మన ప్రాంతంపై మంచి అభిప్రాయం కలిగేలా పారిశుధ్య పనులు ముమ్మరం చేశామని ఈఓ ప్రసాద్ తెలిపారు. హజ్ యాత్ర ముగిసే వరకు విమానశ్రయ పరిసరాల్లో నిరంతరం పారిశుధ్య పర్యవేక్షణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

## జరిగిన అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఏప్రిల్ 18;**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద భోజనాలకు ఈ వారం దాతలుగా కీర్తిశేషులు చప్పిడి లక్ష్మయ్య ధర్మపత్ని వెంకటరామమ్మ జ్ఞాపకార్థంగా అన్నప్రసాద భోజనాలకు సహకరించిన వారు కుమారుడు చప్పిడిచిన సాంబయ్య ధర్మపత్ని పకీరమ్మ మనవడు చప్పిడి శివప్రసాద్ మరియు కుటుంబ సభ్యులు సహకారం అందించారు శివ ప్రసాద్ మాట్లాడుతూ మనిషి ఆకలి తీర్చడం గొప్ప సేవా కార్యక్రమం అన్ని తమవంతుగా కార్యక్రమాన్ని సహకరించినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు,ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, పల్లా పద్మ, చింతల శారద, వుటుకూరి వాణి, సూరేధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, ఆతుకూరి అంజలి, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కోట వరలక్ష్మి, బళ్లారి పార్వతి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం కోట నెమలిపురి లో డాక్టర్ ఆర్ శ్రీనివాస్

**(జన సముద్రం )(నాయక్)**
(రాజుపాలెం )మండలం కోట నెమలిపురి గ్రామంలో డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" మరియు 'జల ధార జల హారతి ప్రాముఖ్యత గురించి గ్రామస్తులకు తెలియపరచి జలము అనునది ప్రతి ప్రాణికి జీవనాధారం అని నీటిని పొదుపుగా వాడుకోవాలని భావితరాలకుమనం ఆదర్శంగా ఉండాలని తెలియపరిచారు




కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ వైద్యాధికారి గారు పాల్గొన్నారు. .
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పచ్చదనం, పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతను వివరించారు. "మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వీలైనన్ని ఎక్కువ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది మరియు ర్యాలీ కూడా చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుపతయ్య మార్తమ్మ కోటేశ్వరమ్మ వీరారెడ్డి చిన్నదానము అలేఖ్య సాంబమ్మ మొదలగువారు వెంకటరమణ యోగా టీచర్ సిబ్బంది లక్ష్మీనారాయణ కాంపౌండర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

## జన్మదినం సందర్భంగా పండ్లు,బ్రెడ్లు పంపిణీ







**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 18;**
మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆధ్వర్యంలో మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి లో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయటం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు టీడీపీ బూత్ ఇంఛార్జ్ లు టీడీపీ, జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram